
స్టాక్ మార్కెట్ లో అద్భుత లాభాలు అందించే
400 సంవత్సరాల చరిత్ర కలిగిన టెక్నిక్స్

# స్టాక్ మార్కెట్

## టెక్నికల్ అనాలసిస్ క్యాండిల్ స్టిక్ పాటర్న్స్ -1







Sriniwaas

స్టాక్ మార్కెట్‌లో పది సంవత్సరముల అనుభవము గల
అనలిస్టుచేత తెలుగులో మొదటి సారిగా వ్రాయబడిన

# స్టాక్ మార్కెట్ టెక్నికల్ అనాలసిస్ క్యాండిల్ స్టిక్స్ ప్యాటర్న్స్ - 1


**By**

**Sriniwaas**

***(Stock Market Technical Analyst)***



ప్రచురణ :

**స్వాతి బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట,

విజయవాడ - 520 002.

సెల్ : 98480 82432

Author
Sriniwaas

ksriniwaas@gmail.com

ముద్రణ :
ఫిబ్రవరి -2012

కవర్‌పేజి డిజైనర్:
వై. కిశోర్ బాబు

టైప్ సెట్టింగ్ :
**ముద్రికా గ్రాఫిక్స్**

ప్రచురణ హక్కులు :
**స్వాతి బుక్ హౌస్**
28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట,
విజయవాడ - 520 002.

# ముందు మాట

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి రెండు విశ్లేషణ పద్ధతుల ద్వారా పెట్టుబడి పెడతారు. మొదటిది ఫండమెంటల్ అనాలసిస్, రెండవది టెక్నికల్ అనాలసిస్. మార్కెట్ అనలిస్టుగా నా ప్రత్యక్ష అనుభవంలో నేను తెలుసుకున్నది ఏమనగా స్టాక్ మార్కెట్ లో ప్రవేశిస్తూన్న వారిలో చాలా మంది కనీస అవగాహన లేకుండానే ప్రవేశిస్తున్నారు. దానితో వారు మార్కెట్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుడు దానిని అది ఒక జూదశాల అని నిందిస్తూ అది మనకు అర్థం కాదు అనే ఒక అభిప్రాయానికి వచ్చేస్తున్నారు. ఇంకా చాలా మంది స్టాక్ మార్కెట్ అంటే భయంతో దూరంగా ఉన్నారు. మన దేశ జనాభాలో కాని, రాష్ట్ర జనాభాలో కాని కనీసం రెండు శాతం మించి డీమ్యాట్ ఖాతాలు లేవు. ఎందుకటే మార్కెట్ పై అవగాహనా లేకపోవడమే. నేను ఇది వరకు ప్రాచీన స్టాక్ మార్కెట్ లాభాలు పొందడం ఎలా? అనే పుస్తకం ద్వారా స్టాక్ మార్కెట్ అంటే ఏమిటి? దానిలో అందరూ చేసే తప్పులు ఏమిటి? ఏ విధంగా లాభాలు పొందాలో వివరంగా వ్రాయడం జరిగినది. ఈ పుస్తకం ద్వారా మీరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టడానికి మరొక్కరి పై ఆధారపడటం కాని, అవగాహనా లోపంతో పెట్టుబడి పెట్టి నష్టపోకుండా మీరే స్వయంగా టెక్నికల్ అనాలసిస్ ను విశ్లేషించి స్టాక్ మార్కెట్ లో మంచి లాభాలు అందించే సాధనం క్యాండిల్ స్టిక్ ఛార్ట్ పాటర్న్స్. ఈ క్యాండిల్ స్టిక్ చార్ట్ పాటర్న్ సుమారు 400 సం॥ల నుండి జపాన్ రైస్ ట్రేడర్స్ విరివిగా వాడుతున్నారు. 400 సం॥ల నుండి ఒక పద్దతి విజయవంతంగా ఇప్పటికి కొనసాగుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందినది అంటే ఆలోచించండి ఈ పద్దతి ఎంత విజయవంతమైనదో. మీరు ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. మార్కెట్ గురుంచి పూర్తిగా లెర్నింగ్ చేసి, పూర్తి అవగాహన కలిగించుకొంటే లాభాలు పొందడం చాలా సులభం. ఈ పుస్తకంలో మీకు టెక్నికల్ అనాలసిస్ క్యాండిల్ స్టిక్ ఛార్ట్‌పాటర్న్ అంటే ఏమిటి? అవి ఏవిధంగా

ఏర్పాటు అవుతాయి. వాటిలో గల రకాలు, ఏ పాటర్న్ ఏర్పాటు కాబడినప్పుడు మార్కెట్‌పైకి వెళ్ళుతుంది. ఏ పాటర్న్ ఏర్పాటు కాబడినప్పుడు మార్కెట్ క్రిందికి వెళ్ళుతుంది. ఏ పాటర్న్ ఏర్పాటు జరిగినప్పుడు మార్కెట్ రివర్స్ అవుతుంది మొదలగు వివరాలు తెలుసుకోగలుగుతారు. మనం సాధారణంగా విన్నది, చదివినది చాలా త్వరగా మర్చిపోతాం కాని, చూసినది చాలా వరకు గుర్తు ఉంటుంది అందువలన ఈ పుస్తకంలో ప్రతి పాటర్న్ కూడా ఇమేజేస్ ద్వారా ఆ పాటర్న్ సంభవించిన చార్ట్‌ల ద్వారా వివరంగా తెలుపడం జరిగినది. ఈ పుస్తకం మీకు తప్పక ఉపయోగపడుతుంది అని నా నమ్మకం. ఈ పుస్తకంలో మీ సౌలభ్యం కొరకు కొంత వరకు సాధారణంగా ట్రేడర్స్ ఉపయోగించే ఇంగ్లీషు పదాలనే వాడటం జరిగినది. ఈ పుస్తకం కథల పుస్తకం లేదా నవలా పుస్తకం కాదు, ఒక్కసారి చదివి ప్రక్కన పడవేయడానికి, ఈ పుస్తకంలో నేర్చుకొనే విషయాలు నిరంతరం మననం చేసుకొంటూ స్టాక్ మార్కెట్ లో మంచి లాభాలు ఏ విధంగా అందుకోవాలో తెలియచేస్తుంది. మీరు ముందుగా స్టాక్ మార్కెట్ టెక్నికల్ అనాలసిస్ లెర్నింగ్ ప్రారంభించండి. టెక్నికల్ అనాలసిస్ మీదా పూర్తి అవగాహనతో ఏర్నింగ్ సులభంగా చేయవచ్చు. నేర్చుకొన్న పద్ధతులను చార్ట్స్‌ని నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా మీరు సులభంగా టెక్నికల్ అనాలసిస్‌లో నిష్ణాతులు కావచ్చు.

మీకు స్టాక్ మార్కెట్ టెక్నికల్ అనాలసిస్ గురించి కాని, షేర్స్ గురించి కాని ఎలాంటి సందేహాలు ఉన్నా మెయిల్ ద్వారా తప్పక నన్ను సంప్రదించగలరు. ఈ పుస్తకం వ్రాయడానికి ప్రోత్సహించిన సోదరుడు శ్రీ బుచన్నకు, పరోక్ష ప్రోత్సాహం అందించిన శ్రీ గంపా నాగేశ్వరరావు గారికి సంపూర్ణ సహకారం అందించిన నా శ్రీమతికి, నా కుమారుడికి మరియు స్వాతి బుక్ హౌస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు. నేను చేసిన ఈ ప్రయత్నం ఎంత వరకు విజయవంతమైనదో మీరే తెలుపగలరు. Sriniwaas.

# విషయసూచిక

1. టెక్నికల్ అనాలసిస్ పరిచయం (Technical analysis introduction) .................. 7
2. క్యాండిల్ స్టిక్ పరిచయం (Candle Stick Introduction) ...... 10
3. బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్ (Bullish Engulfing Patterns) 35
4. బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్ (Bearish Engulfing Patterns) 40
5. హేమర్ (Hammer) ..................................................... 43
6. హ్యాంగింగ్ మ్యాన్ (Hanging Man).................................. 47
7. ఇన్వర్టేడ్ హేమర్ (Inverted Hammer) ............................ 51
8. ప్రైసింగ్ పాటర్న్ (Piercing Pattern) ............................... 54
9. డార్క్ క్లౌడ్ కవర్ (Dark Cloud Cover)............................ 58
10. బుల్లిష్ హరామి (Bullish Harmi) ................................... 62
11. బుల్లిష్ హరామి క్రాస్ (Bullish Harmi Cross) ................... 66
12. బెరిష్ హరామి (Bearish Harami)................................. 67
13. బెరిష్ హరామి క్రాస్ (Bearish Harami Cross) ................ 71
14. మార్నింగ్ స్టార్ (Morning Star ) .................................... 72
15. బుల్లిష్ మార్నింగ్ దోజి స్టార్ (Billish Morning Doji Star) .... 77
16. ఈవెనింగ్ స్టార్ (Evening Star) ..................................... 78
17. బెరిష్ ఈవెనింగ్ దోజి స్టార్ (Bearish Evening Doji Star) .. 84
18. షూటింగ్ స్టార్ (Shooting Star) ..................................... 85
19. బుల్లిష్ కికర్ సిగ్నల్ (Bullish Kicker Signal) .................... 90
20. బెరిష్ కికర్ సిగ్నల్ (Bearish Kicker Signal) ................... 93

21. బేరిష్ త్రి బ్లాక్ క్రోవ్స్ (Bearish Three Black Crows) ....... 96
22. బుల్లిష్ త్రీవైట్ సోల్జర్స్ (Bullish Three White Soldiers ) . 100
23. బెరిష్ త్రీ ఐడెన్టికల్ క్రోవ్స్ (Berish Three Identical Crows) .. 103
24. బేరిష్ టూ క్రోవ్స్ (Bearish Two Crows)........................ 106
25. బుల్లిష్ మీటింగ్ లైన్స్ (Bullish Meeting Lines) .............. 111
26. బేరిష్ మీటింగ్ లైన్స్ (Bearish Meeting Lines).............. 115
27. బుల్లిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్ (Bullish Belt Hold Pattern) ... 119
28. బేరిష్ బెల్ట్ హోల్డ్ (Bearish Belt Hold)........................... 122
29. క్యాండిల్ స్టిక్ పాటర్న్లు లిస్టు (Candle Stick Patterns List) .... 125
30. క్యాండిల్ స్టిక్ పాటర్న్లు వాటి విశ్వసనీయత ప్రకారం విభజన ..... 127
31. క్యాండిల్ స్టిక్ పాటర్న్ ఇమేజేస్....................................... 130

# 1. టెక్నికల్ అనాలసిస్ పరిచయం

స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి అనునది రెండు విశ్లేషణ పద్ధతుల ద్వారా జరుగుతుంది. మొదటిది ఫండమెంటల్ అనాలసిస్, రెండవది టెక్నికల్ అనాలసిస్. ఫండమెంటల్ అనాలసిస్ అనగా కంపెనీ యొక్క బాలన్స్ షీటు, డివిడెండ్, కంపనీ యొక్క బుక్ వాల్యూ E.P.S. ( Earning per Share), P/E రేషియో. PEG రేషియో మొదలగు వాటి గురించి తెలియచేస్తుంది. అంతే కాకుండా ఫండమెంటల్ అనాలసిస్‌లో గమనించవలసినది ప్రమోటర్ల చరిత్ర, వాతావరణం, ఎంపిక చేసుకున్న రంగం, కంపెనీ యొక్క ఎగుమతులు, దిగుమతులు, రాబోయే కాలంలో కంపెనీ విస్తరణ, ఉత్పత్తి చేయు ప్రోడక్ట్ యొక్క సప్లయ్ మరియు డిమాండ్, భవిష్యత్తు అంచనా, ప్రభుత్వం యొక్క నిర్ణయాలు ఆ కంపెనీ మీద ఏ విధంగా ప్రభావితం చూపిస్తాయి అనే మొదలగు విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఇక్కడ మనం పూర్తిగా టెక్నికల్ అనాలసిస్ గురించి తెలుసు కొంటున్నాం కావున, ఫండమెంటల్ అనాలసిస్ గురించి లోతుగా వెళ్ళడం లేదు.

“టెక్నికల్ అనాలసిస్ అనగా సెక్యూరిటీ ధర యొక్క గత ప్రవర్తన ఆధారంగా రాబోవు కాలంలో ఆ సెక్యూరిటీ ధర ఏవిధంగా ఉండగలదో ఊహించ గలగడమే టెక్నికల్ అనాలసిస్”. టెక్నికల్ అనాలసిస్ నందు గతంలో సెక్యూరిటీ ధర యొక్క మార్పులు మరియు వాల్యూమ్ పరిమాణాన్ని చార్ట్ రూపంలో ఉంచి దానిని విశ్లేషించడం ద్వారా భవిష్యత్తులో సెక్యూరిటీ యొక్క ధరని అంచనా వేయడం జరుగుతుంది. టెక్నికల్ అనాలసిస్ అనగా మార్కెట్ ని అధ్యయనం చేయడం. ఇక్కడ సెక్యూరిటీ అనగా స్టాక్‌లు, ఇండెక్స్, బాండ్స్ మొదలగునవి. ఈ రోజులలో షేర్ మార్కెట్ లో ప్రొపెషనల్స్, రిటైరైనవారు, స్టూడెంట్స్, గృహిణులు మొదలగు అన్ని రంగాలవారు ప్రవేశిస్తున్నారు. అంతేకాకుండా షేర్ మార్కెట్ కూడా చిన్న పట్టణాలకు విస్తరించడంతో కొత్తవారు చాలామంది ప్రవేశిస్తున్నారు. ఈ రోజులలో కంప్యూటర్లు మరియు ఇంటర్నెట్ అనేది సులభంగా అందరికి

అందుబాటులో ఉండడంతో ట్రేడర్స్ మార్కెట్ యొక్క మొత్తం డేటానీ విశ్లేషించడం ద్వారా వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకోగలుగుతున్నారు. కానీ మార్కెట్లోకి కొత్తగా వస్తున్న చాలా మంది వారిదగ్గర కంప్యూటర్స్ మరియు చార్టింగ్ సాఫ్ట్వేర్ ఉన్నప్పటికిని దానిని సరియగు పద్ధతిలో ఉపయోగించుకోకుండా స్వంతంగా నిర్ణయాలు తీసుకోలేక బ్రోకర్స్ మరియు టిప్స్ అందించే వారి మీద ఆధారపడుతుంటారు. ఫలితంగా వారు గాని డబ్బు సంపాదించడం అటుంచి మీదనుండి డబ్బు లాస్ అవుతున్నారు. దానితో వారు మార్కెట్‌లో ఒక్కోసారి ఒక్కో విధంగా ప్రవర్తిస్తారు. ఒక్కసారి ఇన్వెస్టర్‌గా మరోసారి ట్రేడర్ లాగా ప్రవర్తిస్తారు. విజయవంతమైన ఇన్‌వేస్టింగ్ లేదా ట్రేడింగ్ అనునది మూడు Mల మీద ఆధారపడి ఉంటుంది. మైండ్, మెథడ్, మరియు మనీ. అంతే కాకుండా ద్రుఢమైన మానసిక బలాన్ని, సరిగా డబ్బు నిర్వహణ పద్ధతి కలిగి ఉండాలి. మనం దగ్గర డబ్బులు ఉన్నాయ్ కదా అని మనకు డ్రైవింగ్ రాకున్న మూడు లక్షలు పెట్టి కారు కొని దానిని నడుపుటకు ప్రయత్నిస్తే మన కారుకు ప్రమాదం జరగడమే కాకుండా దానిని నడుపుతున్న వ్యక్తికీ రోడ్డు మీద వెళ్తున్న వారికి కూడా ప్రమాదం జరగవచ్చు ముందుగా మనం కారు నడుపుటలో మెళుకువలు నేర్చుకొని కారు కొన్నచో మనం తగు జాగ్రత్తగా ఉంటాం. అదే విధంగా మన దగ్గర డబ్బులు ఉన్నాయ్ కదా! అని షేర్ మార్కెట్ గురించి ఎలాంటి అవగాహనా, విశ్లేషణ సామర్థ్యం లేకుండా టిప్స్ మీద ఆధారపడి, టిప్స్ కోసం నెల నెల వేలకు వేలు ఫీజు చెల్లిస్తూ, మన కష్టార్జితాన్ని నష్టపర్చుకుంటూ షేర్ మార్కెట్ అంటే జూదంగా, అది ఒక మహాసముద్రం అది మనకు అర్థం కాదు దీనిలో మనం డబ్బులు సంపాదిచలేము అనుకొంటారు. సాక్ మార్కెట్‌ను పెట్టుబడి వృద్ధి చేసి సాధనంగా చూడాలి మనం డబ్బులు సంపాదించుకొనుటకు ఏ బిజినెసు అయిన మొదలు పెట్టేముందు దాని గురించి పూర్తిగా తెలుసుకొని మనం బిజినెసు మొదలు పెడతాము. అలాగే షేర్ మార్కెట్‌లో డబ్బులు సంపాదించాలి అంటే, దాని గురించి కూడా వివరంగా తెలుసుకోవాలి. మన బిజినేసు కొరకు ఎలా

కష్టపడి వివరాలు సేకరిస్తామో షేర్ మార్కెట్ గురించి కూడ అలాగే కష్టపడాలి. రిస్కు అంటారా? రిస్కు అనేది ప్రతి బిజినేసులో ఉంది వ్యవసాయం మొదలుకొని టాక్సీ డ్రైవింగ్ వరకు ప్రతి దానిలో ఉన్నది. రిస్కు లేకుండా కష్టపడకుండా మనం దేన్నీ సాధించలేము. టెక్నికల్ అనాలసిస్ అనునది షేర్ మార్కెట్ అనే అడవిలో సురక్షితంగా బయటపడే రోడ్డు మ్యాపు లాంటిది. ఈ మ్యాపుని సరిగా ఉపయోగించగలిగితే మీరు విజయవంతంగా బయటపడతారు. టెక్నికల్ అనాలసిస్ మీద ఇంతవరకు తెలుగులో వివరంగా ఎలాంటి పుస్తకం లేదు. మీకు టెక్నికల్ అనాలసిస్ మీద ఇదివరకు ఎలాంటి కనీస పరిజ్ఞానం లేకున్ననూ మీరు ఈ పస్తకం ద్వారా టెక్నిల్ అనాలసిస్ ని ఏవిధముగా ఉపయోగించుకోవచ్చో తెలియ చేస్తుంది.

ప్రసిద్ధ చైనీస్ సామెత, “ఒక మనిషికి ఒక చేపను ఇస్తే అతనికి ఆ రోజు మాత్రమే ఆహారం అవుతుంది. కానీ మీరు ఆ మనిషికి చేపలు పట్టడం నేర్పిస్తే ఆ మనిషికి జీవితాంతం ఆహారం అందించిన వారు అవుతారు”. ఈ పుస్తకం కూడా మీకు అలాగే ఉపయోగపడుతుంది. మీరూ మీ యొక్క చార్టింగ్ పద్ధతి మీద ఆరోపణలు చేసే ముందు మీ అనాలసిస్ సరి చూసుకోండి. మీరూ విజయవంతంగా అనాలసిస్ చేయాలి అంటే నేర్చుకొన్న పద్ధతులను చార్ట్స్‌కి అన్వయించి ఏకాగ్రత తో ప్రతి నిత్యం ప్రాక్టీసు చేయండి. ప్రతి నిత్యం నేర్చుకొంటూ, నేర్చుకొన్న దాన్ని కొన్ని చార్ట్స్ కు మరియు ఇండికేటర్స్‌కు పరిమితం చేస్తూ కొన్ని రోజులు నిత్యం ప్రాక్టీసు చేయండి. మీ చార్టింగ్ సాఫ్ట్‌వేర్‌ని ప్రతి రోజు మార్కెట్ ముగింపు తర్వాత అప్‌డేట్స్ చేస్తూ ఆ రోజు యొక్క మార్కెట్‌ను అనలైజ్ చేయండి.

ఈ పుస్తకం చివర ఇవ్వబడిన క్యాండిల్ ఇమేజేస్ మీరు కొన్ని రోజులు గమనిస్తుంటే మీ మనసులో ఆ ఇమేజేస్ పూర్తిగా నాటుకుపోతాయి. అప్పుడు మీరు క్యాండిల్ చార్ట్ చూడగానే ఏ క్యాండిల్ పాటర్న్ ఏర్పాటు కావడం జరిగినది.

ఈ పాటర్న్ ఏర్పాటు వల్ల మార్కెట్ లో లేదా ప్రైస్ లో సంభవించే మార్పులు ఏమిటి? ఇప్పుడు నేను లాంగ్ పొజిషన్ తీసుకోవాలా లేక షార్ట్ పొజిషన్ తీసుకోవాలా అనే మొదలగు సందేహాలు తీరిపోతాయి. మీరు ప్రతి రోజు మార్కెట్ లో ఏర్పాటు కాబడే క్యాండిల్ చార్ట్స్ జాగ్రత్తగా గమనిస్తుంటే త్వరలోనే పూర్తి అవగాహన తో ట్రేడింగ్ చేయగలుగుతారు.

## 2. క్యాండిల్ స్టిక్స్ పరిచయం

జపనీస్ వారు 400 సంవత్సరాల క్రితం వారి రైస్ ట్రేడింగ్ వ్యాపారం కొరకు క్యాండిల్ స్టిక్ చార్ట్స్ కనుగొని వాటిని విజయవంతంగా ఉపయోగించేవారు. దానిని వారు కొన్ని వందల సంవత్సరాల నుండి వాడుచున్నారు. వాటిని స్టీవ్ నిస్సన్ అనే వ్యక్తి వాటి మీద పరిశోదన గావించి వాటిని 25 సంవత్సరాల క్రితం అమెరికా మార్కెట్‌కు పరిచయం చేసారు. తరువాత కాలంలో ఇవి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొంది నేడు అన్ని రకాల ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ నందు విరివిగా ఉపయోగిస్తున్నారు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ అనేవి ఇప్పుడే కనుగొనబడిన రహస్యం ఏమీకాదు. జపానీస్ వారు వాడుతున్న దానిని స్టీవ్ నిస్సన్ అధ్యయనం చేసి విశ్లేషించి దానిని ప్రపంచానికి పరిచయం చేసాడు. కావున క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత స్టీవ్ నిస్సన్‌కే దక్కుతుంది. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌ని అర్థం చేసుకోవడానికి ఎలాంటి గణిత శాస్త్ర ప్రావీణ్యం కాని, రేషియో అనాలసిస్ పరిజ్ఞానం చాని అవసరం లేదు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ చిత్ర రూపంలో ఉంటుంది కావున దానిని చూడటం తోనే సులభంగా అర్థం చేసుకొని మార్కెట్‌ని అంచనా వేయచ్చు. టెక్నికల్ అనాలసిస్ నందు ఎలాంటి పరిజ్ఞానము లేకున్నా క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌ని అధ్యాయనం చేయవచ్చు. మార్కెట్ ప్రైస్ మూమెంట్‌ను చిత్ర రూపంలో ఉంచి దానిని అధ్యయనం చేయడం ద్వారా మార్కెట్ యొక్క భవిష్యత్తుని అంచనా వేస్తారు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌ని ఒక్కదానినే ఒంటరిగా ఉపయోగించవచ్చు. లేదా ఇతర

ఇండికేటర్స్‌తోకాని, చార్ట్ పాటర్న్స్ కాని కలిపి ఉపయోగించడం వల్ల మంచి ఫలితాన్ని పొందవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ని చూడటంతోనే ఇన్వెస్టర్ యొక్క మార్కెట్ సెంటిమెంట్‌ని అంచనావేయవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ లో సుమారు 100 పైగా రకాలు కలవు. వాటిలో కొన్నింటికి జపనీస్ పేర్లు మరికొన్నింటికి ఇంగ్లీష్ పేర్లు కలవు. ఇక్కడ మనం ముఖ్యమైన వాటి గురించి వివరముగా తెలుసుకొందాము. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌ని స్టాక్ మార్కెట్, ఫారెక్స్ మార్కెట్, కమోడిటీ మార్కెట్ మరియు ఫ్యూచర్ మార్కెట్ లలో, డే ట్రేడింగ్, షార్ట్ టర్మ్, టాంగ్ టర్మ్ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లలో ఉపయోగించవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ అనేవి విజయవంతంగా వాడుతూ నిరూపించబడిన విజయవంతమైన టెక్నిక్ వీటిని మీరు సరియైన పద్ధతిలో ఉపయోగించగలిగితే మీరు మార్కెట్ నుండి నిరంతరం మంచి లాభాలు అందుకోగలుగుతారు. ఈ మధ్య కాలంలో అతి వేగంగా క్యాండిల్ స్టిక్ చార్ట్స్ వాడకం విస్తరిస్తుంది. ఈ రోజులలో టెక్నికల్ అనలిస్ట్‌లు ఎవరైనా సరే తప్పక ఉపయోగించే వారి ముఖ్య ఆయుధం క్యాండిల్ స్టిక్ చార్ట్స్ మిగతా టెక్నికల్ అనాలిస్ టూల్స్‌ను వీటికి సహాయకారిగా ఉపయోగిస్తారు.

ఇప్పుడు చార్టింగ్ సాఫ్ట్ వేర్ అందరికి అందుబాటులోకి రావడం తో క్యాండిల్ స్టిక్ చార్ట్స్ గుర్తించడం చాలా సులభమైనది. ఇంతకుముందు పేపరు పై చేతితో గీసేవారు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ప్రసిద్ధి పొందడానికి ముఖ్యకారణం చాలా వరకు మార్కెట్ భవిష్యత్తును ఖచ్చితంగా అంచనావేయగలగడం మరియు వాటిని సులభంగా అర్థం చేసుకోవడానికి అనుకూలంగా ఉండటమే. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ఇతర టెక్నికల్ అనాలసిస్ పద్ధతుల కంటే కూడా ట్రేడర్స్‌కు అనుకూలంగా ఉంటుంది. క్యాండిల్ అనేది ట్రేడర్స్ యొక్క ఎమోషన్స్‌ని ప్రతిబింబిస్తుంది. కావున క్యాండిల్స్ ద్వారా సరియగు నిర్ణయం తీసుకోవచ్చు. టెక్నికల్ అనాలసిస్ లో ఏ ఇతర పద్ధతులలో లేనటువంటి అడ్వాంటేజ్ క్యాండిల్‌ను చూడగానే మార్కెట్‌ని అంచనా వేయగలగడం క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌లో మాత్రమే

కలదు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌లో చూడగానే ఓపెన్ ప్రైస్, క్లోజ్ ప్రైస్, హైప్రైస్, లోప్రైస్‌లను సులభంగా గుర్తించి వాటి ద్వారా భవిష్యత్తును సులభంగా అంచనావేయవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ పై ఆదరణ పెరుగుటకు మరొక కారణం వాటిని మనం వాటి యొక్క రంగుల ద్వారా మరియు వాటి పేర్ల ద్వారా సులభంగా గుర్తుపట్టవచ్చు ఉదాహరణకు ఈ రోజు డార్క్ కౌడ్ క్యాండిల్ పాటర్న్ ఏర్పడినది అంటే, మార్కెట్ ఇంతవరకు అప్ ట్రెండ్‌లో కొనసాగి ఇప్పుడు ఈ పాటర్న్ ఏర్పాటు కావడంతో ట్రెండ్ రివర్సల్ తీసుకున్నది అని అర్థం. ఈవిధంగా మనం వాటి పేర్ల ద్వారానే మార్కెట్ గురించి తెలుసుకోవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌లో ఇతర పాటర్న్లు కాంబినేషన్ తో పాటు ఇతర వెస్టర్న్ ఇండికేటర్స్ తో కూడా కలిపి వాడవచ్చు. ఇవి మార్కెట్‌లో గల వోలటలిటి ని మరియు మూమెంటంలో గల తేడాలను సులభంగా గుర్తుపట్టడానికి ఉపయోగపడతాయి. ఇక వీటితో పాటు అదనంగా ఇతర ఇండికేటర్స్ వాడినచో ఫలితం అద్భుతంగా ఉంటుంది. క్యాండిల్ స్టిక్ సిగ్నల్స్ రోజువారీగా ఏర్పాటు కాబడతాయి ఇలాంటి సిగ్నల్స్ లో అతి ముఖ్యమైనవి ఎనిమిది నుండి పది రకాల క్యాండిల్స్ ట్రెండ్‌ని అంచనా వేయడానికి సరిపోతాయి. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ లో ఓపెన్ ప్రైస్ మరియు క్లోజ్ ప్రైస్ అనేవి ట్రేడర్స్ కి క్లిష్టమైన సమాచారాన్ని తెలుపుతాయి. క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌లో సాధరణంగా వైట్ మరియు బ్లాక్ కలర్ క్యాండిల్స్ వాడతారు. కొంత మంది గ్రీన్ మరియు రెడ్ కలర్ క్యాండిల్స్ కూడా వాడతారు. వైట్ కలర్ క్యాండిల్ లేదా గ్రీన్ కలర్ క్యాండిల్ మార్కెట్‌లో గల కొనుగోళ్ళను (బైయింగ్), బ్లాక్ కలర్ క్యాండిల్ లేదా రెండ్ కలర్ క్యాండిల్ అమ్మకాలను (సెల్లింగ్) సూచిస్తాయి. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ట్రెండ్‌ని తెలుపడమే కాకుండా రాబోవు పరిణామాలను కూడా తెలియచేస్తాయి. దానితో ట్రేడర్స్ మార్కెట్‌లో నష్టపోకుండా ముందు జాగ్రత్త పడవచ్చు. అంతే కాకుండా చార్ట్స్ ఏర్పాటు కావడం వెనుక ట్రేడర్స్ యొక్క సైకాలజీ కూడా ఉంటుంది. బుల్స్ మరియు బేర్స్ మధ్య జరిగే పోరాటంలో ప్రైస్ యొక్క కదలికల వల్ల ప్రైస్ చార్ట్స్ మీద


ఏర్పడునదే చార్ట్స్ పాటర్న్స్. ఈ ప్యాటర్న్స్ ని మనం ఖచ్చితంగా చదవగలిగితే విజయవంతమైన అనలిస్ట్ కాగలరు. చార్ట్స్ ప్యాటర్న్స్ అనాలసిస్ ను షార్ట్‌టర్మ్ మీడియం టర్మ్ మరియు లాంగ్ టర్మ్‌లో ప్రైస్ యొక్క కదలికలు అంచనా వేయుటకు వాడవచ్చు. ఈ చార్ట్స్ ప్యాటర్న్స్ ద్వారా మీరు మార్కెట్ యొక్క ట్రెండ్‌ని గుర్తించవచ్చు. ఒక పాత సామెత "trend is your friend" ట్రెండ్ అనునది మీ యొక్క స్నేహితుడు లాంటిది. ట్రెండ్ ఏ దిశలో ఉంటే మనం అదే దిశలో వెళ్ళాలి. ట్రెండ్‌కి వ్యతిరేకంగా ఎప్పుడు వెళ్ళకూడదు. చార్ట్స్ ప్యాటర్న్స్ లో రెండు రకాలు కలవు అవి ట్రెండ్ రివర్సల్ ప్యాటర్న్స్ మరియు ట్రెండ్ కంటిన్యూస్ ప్యాటర్న్స్. ట్రెండ్ రివర్సల్ ప్యాటర్న్స్ అనగా ఇప్పుడు ఉన్న ట్రెండ్ నుండి రివర్స్ తీసుకొని కొత్త ట్రెండ్ లోకి మారడం. అనగా అప్ నుండి డౌన్‌కి మరియు డౌన్ నుండి అప్‌కి మారడం మీరు ఈ పాటర్న్స్ ను గుర్తించగలిగితే మంచి లాభాలు అందుకోగలరు.

క్యాండిల్ స్టిక్ చార్ట్స్‌కి ఇతర వెస్టర్న్ టెక్నికల్ అనాలసిస్ కు తేడా ఉండటానికి ముఖ్య కారణం దీనిలో మానవ భావోద్వేగాలు. ట్రేడర్స్ మూడ్ మరియు వారి మానసిక స్థితి ప్రస్ఫుటం అవుతాయి. టెక్నికల్ అనాలసిస్ అనేది ప్రైస్ చార్ట్‌లో అధ్యయనం చేయడమే. కేవలం క్యాండిల్ స్టిక్ చార్ట్స్ మాత్రమే మార్కెట్‌లో గల సైకాలజీ ని తెలియచేస్తాయి. మార్కెట్ సెంటిమెంట్‌ని అధ్యయనం చేయడంతో మార్కెట్ భవిష్యత్తు ని సులభంగా అంచనావేయవచ్చు. ఉదాహరణకు మీరు ఏదైనా ఒక్క స్టాక్ కొనుగోలు చేసినట్టుఐతే మొదటి రోజు మీరు కొన్న ధర కంటే పైననే క్లోజ్ అయింది. రెండవ రోజు కూడా మొదటి రోజు కంటే పైననే క్లోజ్ అయింది. మూడవ రోజు క్లోసింగ్ రెండవ రోజు కంటే కొద్దిగా తక్కువలో క్లోజ్ అయింఇ ఇది పెద్ద విషయం ఏమి కాదు. ఇక నాలుగవ రోజు స్టాక్ పడిపోయి క్లోసింగ్ సుమారు మొదటి రోజు క్లోసింగ్ దరిదాపులో జరిగినది. అప్పుడు ఐదవ రోజు మొదటి ట్రేడింగ్ సమయములోనే ఆ స్టాక్‌ని అమ్ముకోవడానికి ప్రయత్నిస్తే, అది కొనుగోలు చేసిన రేటు కంటే తక్కువ ధరకే అమ్ముకోవలసి

వస్తుంది. ఇప్పుడు మనం ఆ స్టాక్‌ను క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ఉపయోగించి కొనుగోలు చేసినచో మొదట క్యాండిల్ స్టిక్ సిగ్నల్ ప్రకారం కొనుగోలు చేయడం జరిగినది. రెండవ రోజు కూడా బాగానే పెరుగుదల ఉన్నది. ఇక మూడవ రోజు చాలా చిన్న బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరిగినది. అనగా ఇది ఓపెన్ ప్రైస్ కంటే తక్కువలో క్లోజ్ కాబడినది అంటే, బుల్స్ మరియు బేర్స్ మధ్య జరిగిన పోరాటంలో చివరకు బుల్స్ ఓడిపోయి బేర్స్ గెలవడం జరిగినది. మనం దీనిని గమనించడంతో మనం మన స్టాకు అమ్ముకొని లాభాన్ని తీసుకొంటాము. ఇక్కడ ముందు చెప్పుకున్నట్టుగా నష్టంతో బయటపడే అవసరం రాలేదు. ఈవిధంగా క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ని పరిశీలించడం ద్వారా మనం లాభాన్ని సరియైన సమయంలో తీసుకోవడంతో పాటు ఆ స్టాక్‌ని ఎప్పుడు అమ్మడం చేయాలో నిర్ణయం తీసుకోవచ్చు. క్యాండిల్ స్టిక్ చార్ట్స్ లో డిమాండ్ మరియు సప్లయ్‌లను వేగంగా చదవవచ్చు. ప్రైస్ కదలికలను క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ఉపయోగించి వేగంగా అంచనా వేస్తూ ట్రెండ్ రివర్సల్ ను గుర్తించవచ్చు.

క్యాండిల్ స్టిక్ చార్ట్స్ ఏర్పాటు కావడానికి ఓపెన్ ప్రైస్, హై ప్రైస్, లో ప్రైస్ మరియు క్లోజ్ ప్రైస్‌లు కావలెను. మీకు ఏవిధమైన టైం ఫ్రేం చార్ట్ కావలనో దానికి అనుగుణముగా ఆ ట్రై ఫ్రేం యొక్క ఓపెన్ ప్రైస్, హై ప్రైస్, లో ప్రైస్ మరియు క్లోజ్ ప్రైస్‌లు కావలెను. క్యాండిల్ స్టిక్ యొక్క నిండు భాగాన్ని బాడీ అని మరియు బాడీ పైన గల సన్నని లైన్స్ హై ప్రైస్ మరియు లో ప్రైస్‌ని తెలుపుతాయి. వీటిని షాడోస్ అని అంటారు. పైన గల షాడో హై ప్రైస్ ను మరియు క్రింది భాగాన గల షాడో లోప్రైస్‌ను తెలియచేస్తుంది. స్టాక్ క్లోసింగ్ ప్రైస్, ఓపెన్ ప్రైస్ కంటే అధికంగా ఉంటే వైట్ లేదా గ్రీన్ క్యాండిల్ ఏర్పాటు కాబడుతుంది. వైట్‌క్యాండిల్ బాడీ యొక్క క్రింది భాగం ఓపెనింగ్ ప్రైస్ మరియు బాడీపై భాగం క్లోసింగ్ ప్రైస్‌ను, బాడీకి క్రింది వైపు గల షాడో లోప్రైస్‌ను బాడీ పై వైపుగల షాడో హైప్రైస్‌ను తెలుపుతుంది. ఒక వేళ స్టాక్ క్లోసింగ్ ప్రైస్, ఓపెన్ ప్రైస్ కంటె దిగువన ఉంటే బ్లాకు లేదా రెడ్ క్యాండిల్ ఏర్పాటు


కాబడుతుంది. బ్లాక్ క్యాండిల్ బాడీ యొక్క క్రింది భాగం క్లోసింగ్ ప్రైస్‌ను మరియు బాడీ పై భాగం ఓపెనింగ్ ప్రైస్‌ను తెలియచేస్తుంది. ఇక్కడ కూడా బాడీకి క్రింది వైపు గల షాడో లోప్రైస్‌ను బాడీ పై వైపు గల షాడో హైప్రైస్‌ను తెలుపుతుంది. క్రింద గల క్యాండిల్ స్టిక్ చార్ట్‌ను చూడగలరు. వైట్ మరియు బ్లాక్ క్యాండిల్ ఎప్పుడు ఏర్పాటు కాబడుతున్నదో మనం ఇదివరకే తెలుసుకున్నాము.




Real Bodies / Shadows

క్రింది ఇవ్వబడిన విలువల ప్రకారం ఇప్పుడు మనం క్యాండిల్ స్టిక్ చార్ట్ ఏవిధంగా ఏర్పాటు కాబడుతున్నదో తెలుసుకుందాము.

| session | open | high | low | close |
|---|---|---|---|---|
| 1 | 23 | 26 | 21 | 25 |
| 2 | 26 | 28 | 23 | 27 |
| 3 | 23 | 27 | 22 | 22 |
| 4 | 25 | 28 | 22 | 25 |
| 5 | 27 | 27 | 25 | 25 |




సెషన్ 1 రోజు క్లోసింగ్ ప్రైస్ కంటే ఓపెనింగ్ ప్రైస్ ఎక్కువగానే ఉన్నది. కావున వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. మరియు లోప్రైస్ ఓపెన్ ప్రైస్ క్రిందకు, హైప్రైస్, క్లోసింగ్ ప్రైస్ కంటే పైకి ఉన్నాయి కావున షాడోస్ కూడా ఏర్పాటు కాబడతాయి.

సెషన్ 2వ రోజు కూడా క్లోసింగ్ ప్రైస్ కంటే ఓపెనింగ్ ప్రైస్ ఎక్కువగానే ఉన్నది. కావున వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. మరియు లోప్రైస్ ఓపెన్ ప్రైస్ కంటే క్రిందకు, హైప్రైస్ క్లోసింగ్ ప్రైస్ కంటే పైకి ఉన్నాయి కావున షాడోస్ కూడా ఏర్పాటు కాబడతాయి.


సెషన్ 3వ రోజు క్లోసింగ్ ప్రైస్ కంటే ఒపెనింగ్ ప్రైస్ తక్కువగా ఉన్నది కావున, బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. మరియు ఓపెన్ ప్రైస్ కంటే, హైప్రైస్ ఎక్కువగా ఉన్నది. కావున పైన షాడో ఏర్పాటు అవుతుంది. లో ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ సమానంగా ఉన్నాయి కావున క్రింది వైపు ఎలాంటి షాడోస్ ఉండవు.

సేషన్ 4వ రోజు ఓపెనింగ్ ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ సమానంగా ఉన్నాయి కావున, క్యాండిల్ ఏర్పాటు కావడంలో ఎలాంటి నిర్ణయం జరగలేదు. అనగా దోజి క్యాండిల్ ఏర్పాటు కాబడినది. ఈ దోజి గురించి మనం తర్వాత వివరంగా తెలుసుకుందాము. ఓపెనింగ్ ప్రైస్ కంటే పైన హైప్రైస్ ఉన్నది కావున పైన షాడో ఏర్పాటు అవుతుంది. అలాగే క్లోసింగ్ ప్రైస్ కంటే క్రింద లోప్రైస్ ఉన్నది కావున క్రింది వైపు కూడా షాడో ఏర్పాటు అవుతుంది.

సేషన్ 5వ రోజు ఓపెనింగ్ ప్రైస్ కంటే క్లోసింగ్ ప్రైస్ క్రింద ఉన్నది కావున బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఓపెన్ ప్రైస్ మరియు హై ప్రైస్‌లు క్లోసింగ్ ప్రైస్ మరియు లోప్రైస్ లు సమానంగా ఉన్నాయి కావున పైన కాని, క్రింద కాని ఎలాంటి షాడోస్ ఏర్పాటు కావు.


మరొక్కసారి క్యాండిల్ ఏర్పాటు కాబడే విధానం గుర్తు చేసుకుందాం.

**వైట్ క్యాండిల్ (White Candle)**




ఓపెనింగ్ ప్రైస్ కంటే క్లోసింగ్ ప్రైస్ అధికంగా ఉంటే వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఇక్కడ ఓపెనింగ్ ప్రైస్ కంటే లోప్రైస్ క్రింద ఉంటె బాడీకి క్రింది వైపు షాడో, క్లోసింగ్ ప్రైస్ కంటే హైప్రైస్ అధికంగా ఉంటే పై వైపు షాడో ఏర్పాటు అవుతుంది.


## బ్లాక్ క్యాండిల్ (black candle)




ఓపెనింగ్ ప్రైస్ కంటే క్లోసింగ్ ప్రైస్ తక్కువగా ఉంటే బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. క్లోసింగ్ ప్రైస్ కంటే లోప్రైస్ క్రింద ఉంటే బాడీకి క్రింది వైపు షాడో ఏర్పాటు అవుతుంది. ఓపెన్ ప్రైస్ కంటే హైప్రైస్ ఎక్కువగా ఉంటే బాడీకి పై వైపు షాడో ఏర్పాటు అవుతుంది.

ఐదు సెషన్‌లలోగల విలువలతో ఇప్పుడు ఏవిధంగా క్యాండిల్ చార్ట్ ఏర్పాటు కాబడినదో చూడండి.

| session | open | high | low | close |
|---|---|---|---|---|
| 1 | 23 | 26 | 21 | 25 |
| 2 | 26 | 28 | 23 | 27 |
| 3 | 23 | 27 | 22 | 22 |
| 4 | 25 | 28 | 22 | 25 |
| 5 | 27 | 27 | 25 | 25 |



క్రింది చార్ట్‌ని చూడండి. దాని నుండి మీకు ఏమి అర్థం అవుతుంది. ప్రైస్ పైకి వెళ్ళుతుందా? క్రిందకు వెళ్ళుతుందా? లేక రివర్స్ అవుతుందా ?





ఇప్పుడు క్రింది చార్ట్‌ను కూడా పరిశీలించండి.



పై రెండు చార్ట్‌లలో రెండవ చార్ట్ చూడగానే ప్రైస్ మూమెంట్‌ని అంచనా వేయడం కొద్దిగా సులభంగా ఉంటుంది. క్యాండిల్ స్టిక్స్ చార్ట్స్‌లలో ఎన్నో రకాలు ఉన్నపపటికీ వాటిలో కొన్ని మేజర్ సిగ్నల్స్ కలవు. ఈ మేజర్ సిగ్నల్స్ తరచుగా ఏర్పాటు అవుతూ అత్యంత నమ్మకాన్ని చూరగొన్నాయి. ఒక్కసారి క్యాండిల్ స్టిక్స్ సిగ్నల్స్‌ని గుర్తించడం లో తగిన ప్రావీణ్యం సంపాదిస్తే, ఇక మీరు క్యాండిల్ స్టిక్స్ చార్ట్స్ లతో సులభంగా ట్రెండ్‌ని గుర్తుపట్టవచ్చు.

## లాంగ్ డేస్ (long days)

లాంగ్ డేస్ నందు ఓపెన్ ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ ల మధ్య భారీ తేడా ఉంటుంది. ఇక్కడ క్యాండిల్ బాడీ పొడవుగా ఉంటుంది. షాడోలు బాడీ కంటే చాలా చిన్నవిగా ఉంటాయి. లాంగ్ క్యాండిల్ అని నిర్ధారించుటకు చార్ట్‌లో గత రెండు లేదా మూడు వారాల క్యాండిల్స్ పరిశీలించడంతో సులభంగా గుర్తుపట్టవచ్చు.



Long days

## షార్ట్ డేస్ (short days)

షార్ట్ డేస్ నందు ఒపెన్ ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ ల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంటుంది. ఇక్కడ క్యాండిల్ బాడీ మరియు షాడోలు కూడా చిన్నవిగా ఉంటాయి. షార్ట్ డేస్ క్యాండిల్స్‌ని కూడా లాంగ్ డేస్ క్యాండిల్ లాగానే గుర్తుపట్టవచ్చు.



Short days

## మరుబోజు (marubozu)

మరుబోజు నందు బాడీకి ఇరువైపులా ఎలాంటి షాడోలు ఉండకుండా నున్నగా షేవ్ చేసిన విధంగా ఉండును.

### వైట్ మరుబోజు (white marubozu)



**White Marubozu-**no shadows at either end

వైట్ మరుబోజు అనగా లాంగ్ వైట్ క్యాండిల్. దీనికి ఇరువైపులా ఎలాంటి షాడోలు ఉండవు. ఈ పాటర్న్ చాలా బలమైనది. ఈ పాటర్న్ ఏర్పాటు కాబడు విధానం. ప్రైస్ లోలో ప్రారంభం జరిగిన దగ్గరి నుండి ప్రైస్ పై పైకి వెళ్ళుతుంది. ఈ విధంగా పైకి వెళ్ళడం అనేది చివరగా ప్రైస్ క్లోజ్ కాబడే వరకు జరుగుతుంది. ఇది బుల్లిష్ కంటిన్యూస్ పాటర్న్ లేదా బేరిష్ రివర్సల్ పాటర్న్.


## బ్లాక్ మరుబోజు (Black Marubozu)



**Black Marubozu-**no shadows at either end

బ్లాక్ మరుబోజు అనగా లాంగ్ బ్లాక్ క్యాండిల్ దీనికి ఇరువైపులా ఎలాంటి షాడోలు ఉండవు. ఇది ఒక బలహీనమైన సూచనగా భావిస్తారు. ఈ పాటర్న్ ఏర్పాటు కాబడు విధానం ప్రైస్ హైలో ప్రారంభం జరిగిన దగ్గరి నుండి ప్రైస్ క్రిందకు వెళ్ళుతుంది. ఈ విధంగా క్రిందకు వెళ్ళడం అనేది చివరగా ప్రైస్ క్లోజ్ కాబడే వరకు జరుగుతుంది. ఇది బెరిష్ కంటిన్యూస్ పాటర్న్ లేదా బుల్లిష్ రివర్సల్ పాటర్న్. ప్రత్యేకంగా డౌన్ ట్రెండ్ లో ఏర్పాటు కాబడినచో బ్లాక్ మరుబోజు అనేది చివరి అమ్మకాలను సూచిస్తుంది అంతే కాకుండా బుల్లిష్ రివర్సల్ జరిగే అవకాశం ఉన్నది అనే హెచ్చరిక.


## క్లోసింగ్ మరుబోజు (closing marubozu)



Closing Marubozu-no shadows at the Closing end

క్లోసింగ్ మరుబోజు కీ క్లోసింగ్ వైపు ఎలాంటి షాడో ఉండదు. వైట్ మరుబోజు కి క్రింది వైపు, బ్లాక్ మరుబోజుకి పై వైపు షాడోలు ఉండును.


## ఓపెనింగ్ మరుబోజు (opening marubozu)



Opening Marubozu-no shadows at the Opening end

ఓపెనింగ్ మరుబోజు కి ఓపెనింగ్ వైపు ఎలాంటి షాడో ఉండదు. వైట్ మరుబోజుకి పై వైపు. బ్లాక్ మరుబోజుకి క్రింది వైపు షాడోలు ఉండును.


## స్పిన్నింగ్ టాప్ (spinning top)



**Spinning Top -** small body with shadows at both ends.

స్పిన్నింగ్ టాప్స్ అనేవి చిన్న బాడీలు మరియు బాడీకి అనుగుణమైన చిన్న షాడోలతో ఏర్పాటు కాబడతాయి. స్పిన్నింగ్ టాప్స్ అనేవి బుల్స్ మరియు బేర్స్‌లు ఎలాంటి నిర్ణయం తీసుకొని సందర్భంలో ఏర్పాటు అవుతాయి. సైడ్ వేస్ మార్కెట్‌లో ఇవి తటస్థ వైఖరిని సూచిస్తే ట్రేడింగ్ మార్కెట్‌లో ఏర్పాటు కాబడినప్పుడు మరుసటి రోజు ప్రైస్ అనేది ఓపెనింగ్ డైరెక్షన్‌లో మూవ్ కావడానికి అధిక అవకాశం ఉంటుంది.


## లాంగ్ లెగ్గుడు దోజి (long legged doji)




**Long Legged Dozi**


లాంగ్ లెగ్గుడు దోజి అతి పొడవైన అప్పర్ మరియు లోయర్ షాడోల వలన ఏర్పాటు అవుతుంది. ప్రైస్ ఓపెన్ మరియు క్లోజ్ అనేది ట్రేడింగ్ రేంజ్ మధ్యలో ఉంటుంది. ప్రైస్ రోజలంతా నాటకీయంగా క్రిందికి, పైకి కదలాడుతూ చివరకు ఓపెన్ ప్రైస్ వద్ద లేదా, దాని సమీపంలో క్లోజ్ అవుతుంది. ఈ క్యాండిల్ ట్రెండ్ రివర్సల్ హెచ్చరికగా భావించాలి.

## గ్రేవ్‌స్టోన్ దోజి (gravestone doji)





గ్రేవ్ స్టోన్ దోజిలో ఓపెన్ ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ ఆ ట్రేడింగ్ రోజు యొక్క లోప్రైస్ పాయింటు వద్ద ఏర్పాటు అవుతుంది. ప్రైస్ లోయర్‌గా ఓపెన్ అయ్యి అక్కడ నుండి పైకి ర్యాలి జరిగి చివరలో ప్రైస్ క్రిందకు దిగజారి ప్రైస్ ఓపెన్ జరిగిన వద్దనే క్లోస్ కావడంతో పై వైపు లాంగ్ షాడో ఏర్పాటు అవుతుంది. జపానీస్ వారి విశ్లేషణ ప్రకారం ఆ రోజు సాధించిన విజయాలు అన్ని చివరలో తుడిచి పెట్టుకపోయినాయి అని అర్థం. గ్రేవ్ స్టోన్ దోజి ట్రెండ్ యొక్క పై భాగంలో ఏర్పాటు కాబడినచో షూటింగ్ స్టార్‌ను ట్రెండ్ యొక్క క్రింది భాగంలో ఏర్పాటు కాబడినచో ఇన్వర్టెడ్ హమర్‌ను పోలి ఉండును. జపనీస్ విశ్లేషకుల ప్రకారం గ్రేవ్ స్టోన్ దోజి అనేది క్రింది భాగం లో మాత్రమే ఏర్పాటు అవుతుంది.

### డ్రాగన్ ఫ్లై దోజి (Dragonfly Doji)




డ్రాగన్ ఫ్లై దోజి అనేది ప్రైస్‌లోగా ఓపెన్ కాబడి అక్కడి నుండి, క్రిందకు దిగజారి మరల అక్కడి నుండి ఓపెన్ ప్రైస్ వరకు చేరుకొని అక్కడే క్లోజ్ కావడంతో క్రింది వైపు లాంగ్ షాడో ఏర్పాటు అవుతుంది. ఇది ట్రెండ్ యొక్క పై భాగంలో ఏర్పాటు కాబడినచో హంగింగ్ మ్యాన్‌ను, క్రింది భాగంలో ఏర్పాటు కాబడిచనో హామర్‌ను పోలి ఉండును. ట్రెండ్ యొక్క దిగువ భాగంలో డ్రాగన్ ఫ్లై దోజి ఏర్పాటు కాబడినచో అప్పుడు ట్రెండ్ అనేది చాలా బుల్లిష్ గా ఉండును.

## దోజి (Doji)



Doji - open and close are the same.

దోజి అనేది క్యాండిల్ స్టిక్ చార్ట్ పాటర్న్‌లలో అతి ముఖ్యమైన వాటిలో ఇది ఒక్కటి. ఇది ఓపెన్ ప్రైస్ మరియు క్లోజ్ ప్రైస్ సమానంగా లేదా సుమారు సమానంగా ఉండటం వలన ఏర్పాటు అవుతుంది. షాడోలు మాత్రం సమానంగా ఉండకపోవచ్చు. షాడోలు ఎంత పొడవుగా ఉంటే దోజికి అంత ప్రాముఖ్యత ఉంటుంది.

దోజి కూడా క్యాండిల్ స్టిక్ చార్ట్ పాటర్న్ లలో ఒక్కటి. జపనీస్ విశ్లేషకుల ప్రకారం ఎప్పుడు ఐతే దోజి ఏర్పాటు అవుతుందో అప్పుడు మార్కెట్‌లో చాలా జాగ్రత్తగా ఉండవలెను. ఇది చాలా ప్రాముఖ్యం కలిగిన కొద్ది పాటర్న్ లలో ఇది ఒక్కటి ఈ దోజి పాటర్న్ ఓపెనింగ్ ప్రైస్ మరియు క్లోసింగ్ ప్రైస్ సమానంగా ఉండటం వలన ఏర్పాటు అవుతుంది. ఇది బుల్స్ మరియు బేర్స్ ఏ విధమైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితిని తెలుపుతుంది. ఈ దోజి పాటర్న్ ట్రెండ్ పై భాగం లో కాని లేదా ట్రెండ్ క్రింది భాగంలో కాని, ఎక్కడ  ఏర్పాటు కాబడిన దానిని ఒక్క హెచ్చరికగా తీసుకొనవలెను. ఒకవేళ ట్రెండ్ యొక్క పై భాగం లో ఈ దోజి ఏర్పాటు కాబడినదో ఏవిధమైన నిర్ధారణ అవసరం లేకుండానే దానిని రివర్సల్ సిగ్నల్ గా భావించాలి. అనగా వెంటనే లాంగ్ పొజిషన్ క్లోజ్ చేసి షార్ట్ పొజిషేన్ తీసుకోవడం ఉత్తమం.

ఏది ఏమైనప్పటికి డౌన్ ట్రెండ్‌లో దోజి ఏర్పాటు కాబడినచో అది నిర్ధారణ అగుటకు ఒక బుల్లిష్ రోజు అవసరం ఉంటుంది. లేనిచో మార్కెట్ ఇంకా క్రిందికి పతనం కావడానికి అవకాశం ఉంటుంది.

– ఓపెన్ ప్రైస్ మరియు క్లోజ్ ప్రైస్ అనేది సమానంగా లేదా సుమారు సమానంగా ఉండును.

– షాడోల యొక్క పొడవు మరి అధికముగా ఉండరాదు. ముఖ్యంగా బుల్లిష్ ట్రెండ్ చివరలో.

– క్రితం ముగింపు తో పోలిస్తే గ్యాప్‌లో ఓపెన్ కావడం వలన బలమైన రివర్సల్ మూవ్ జరుగుతుంది.

– సిగ్నల్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు.

– ఇతర ట్రేడింగ్ రోజులకంటే, ఒక లాంగ్ క్యాండిల్ ఏర్పాటు ఐన తర్వాత దోజి ఏర్పాటు కాబడినచో ఇది మరింత సమర్థవంతంగా ఉంటుంది.

– అప్ ట్రెండ్ సమయంలో ముందు గల క్యాండిల్ క్లోసింగ్ కంటే, దోజి క్లోసింగ్ పైన జరిగితే ట్రెండ్ రివర్సల్ జరగడానికి నిర్ధారణ అవసరం.

– అప్‌ట్రెండ్ సమయంలో ముందు గల క్యాండిల్ క్లోసింగ్ కంటే, దోజి క్లోసింగ్ క్రింద జరిగితే బలమైన ట్రెండ్ రివర్సల్ సూచన.


– దోజి లేదా మరే ఇతర రివర్సల్ పాటర్న్ ఏర్పాటు కాబడిన మరుసటి రోజు గ్యాప్ అప్ లేదా గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగితే బలమైన ట్రెండ్ రివర్సల్ సూచన.

– డౌన్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు కాబడే దోజి ట్రెండ్ రివర్సల్‌గా భావించడానికి నిర్ధారణ తప్పనిసరి. అప్ ట్రెండ్ సమయంలో దోజి ఏర్పాటు జరిగితే ట్రెండ్ రివర్సల్ హెచ్చరికగా భావించాలి.

– ఒక్కటి కంటే ఎక్కువ దోజి లు కలిసి ఏర్పాటు జరిగితే ప్రైస్ లేదా మార్కెట్ పై ఒత్తిడి బలంగా ఉంటుంది.





ప్రైస్‌డౌన్ ట్రెండ్‌లో లేదా అప్ ట్రెండ్ లలో ఉన్నప్పటికి దోజి ఏర్పాటు కావడం అనేది బుల్స్ మరియు బేర్స్ కు ట్రెండ్ పై గల సందేహాన్ని తెలియచేస్తుంది. ప్రైస్ ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌లో కొనసాగుతున్నప్పటికీ ప్రైస్ ఒక పాయింటు వద్ద ఓపెన్ కావడం జరిగిన తర్వాత అక్కడి నుండి ప్రైస్‌ని బుల్స్ మరియు బేర్స్ క్రిందకు, పైకి తీసుకవెళ్ళి చివరకు ప్రైస్ అనేది ఓపెన్ జరిగిన పాయింటు వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది.





**Format Description :**

| No. | Name | Interpretation |
|---|---|---|
| 1. | Big white body (white Marubozu) | Very positive |
| 2. | Big black body ( Black Marubozu) | Very negative |
| 3. | White opening Marubozu | Quite positive |
| 4. | White closing Marubozu | Positive |
| 5. | Black closing Marubozu | Negative |
| 6. | Black opening Marubozu | Quite negative |
| 7. | White candle | No direction |
| 8. | Black candle | No direction |
| 9. | Dragonfly doji | Reversal ? |
| 10. | Doji star | Reversal ? |
| 11. | Gravestone doji | Stable/Reversal |
| 12. | Long-legged doji | Reversal ? |
| 13. | Four price doji | Reversal ? |
| 14. | Hammer (white) | Bottom reversal |
| | Hanging man | top reversal |
| 15. | Hammer (black) | Bottom reversal |
| | Hanging man | Top reversal |


ఇక్కడ ఇవ్వబడిన పదిహేను క్యాండిల్ సిగ్నల్స్ ఏ విధంగా ఉన్నాయో చూడండి, ఆక్యాండిల్ సిగ్నల్స్ ఏర్పాటు కాబడినప్పుడు ఏ విధంగా ఉంటుందో చూడండి.





పైన ఇవ్వబడిన క్యాండిల్స్ ఏర్పాటు జరిగినప్పుడు ట్రేడర్స్ యొక్క సైకాలజీ ఏవిధంగా ఉందో తెలుపుతుంది.





పై చార్ట్ క్యాండిల్ బాడీ భాగంలో ఏర్పాటు కాబడే షాడోలు ఏవిధమైన ప్రభావం ఉంటుందో గమనించండి.



పై చార్ట్‌లో గల క్యాండిల్స్ రైసింగ్ పవర్‌ను తెలియచేస్తాయి.



పై చార్ట్ లో గల క్యాండిల్స్ ఫాలింగ్ పవర్‌ను తెలియచేస్తాయి.



పై చార్ట్‌లో గల క్యాండిల్స్ రివర్స్ పవర్ ను తెలియచేస్తాయి.

– లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు జరిగితే కొనుగోలుదారులు బలంగా ఉండి ట్రెండ్ పైకి ఉన్నట్టు.

– లాంగ్ బ్లాకు క్యాండిల్ ఏర్పాటు జరిగితే అమ్మకందారులు బలంగా ఉండి ట్రెండ్ క్రిందికి ఉన్నట్టు.

– స్మాల్ వైట్ క్యాండిల్ కాని, బ్లాకు క్యాండిల్ కాని ఏర్పాటు జరిగితే కొనుగోలుదారులు, అమ్మకందారులు ఇద్దరూ ప్రైస్‌ని కంట్రోల్ లోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు.

– క్యాండిల్ బాడీ క్రింది భాగంలో గల పెద్ద షాడో ప్రైస్‌లో బలమును తెలియజేస్తుంది.

– క్యాండిల్ బాడీపై భాగంలో గల పెద్ద షాడో ప్రైస్‌లో బలహీనతను తెలియచేస్తుంది.


ట్రెండ్ పై భాగంలో కాని, ట్రెండ్ క్రింది భాగంలో కాని దోజి ఏర్పాటు కాబడితే ట్రెండ్‌లో సంభవించే మార్పులను మొదటిగా తెలియచేస్తుంది.

క్యాండిల్ స్టిక్ పాటర్న్ వాటి విశ్వసనీయత ప్రకారం రివర్సల్ పాటర్న్స్. కంటిన్యూస్ పాటర్న్స్ అని రెండు రకాలు కలవు. మళ్ళీ రివర్సల్ పాటర్న్స్ బుల్లిష్ రివర్సల్ మరియు బేరిష్ రివర్సల్ అని రెండు రకాలు కలవు.

బుల్లిష్ రివర్సల్ పాటర్న్ అనగా ప్రైస్ డౌన్ ట్రెండ్ నుండి రివర్స్ తీసుకొని అప్ ట్రెండ్ కు మారుటను, బెరిష్ రివర్సల్ పాటర్న్ అనగా ప్రైస్ అప్ ట్రెడ్ నుండి రివర్స్ తీసుకొని డౌన్ ట్రెండ్ కు మారుటను తెలియచేస్తాయి.

కంటిన్యూస్ పాటర్న్స్ కూడా బుల్లిష్ కంటిన్యూస్ పాటర్న్స్ మరియు బేరిష్ కంటిన్యూస్ పాటర్న్స్ అని రెండు రకాలు కలవు. బుల్లిష్ కంటిన్యూస్ పాటర్న్స్ అప్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు జరిగి అప్ ట్రెండ్ కంటిన్యూస్ జరుగుటను తెలియచేస్తాయి. బేరిష్ కంటిన్యూస్ పాటర్న్స్ డౌన్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు జరిగి డౌన్ ట్రెండ్ కంటిన్యూస్ జరుగుటను తెలియచేస్తాయి.


## ట్వీజర్స్ (Tweezers)




రెండు లేదా అంతకంటే ఎక్కువ క్యాండిల్స్ ఒక ప్రైస్ వద్ద ట్రెండ్ పై భాగంలో కాని ట్రెండ్ క్రింది భాగంలో కాని ఏర్పాటు కావడం ప్రైస్ కి అక్కడ ఏర్పాటు కాబడిన సపోర్ట్ లేదా రెసిస్టన్స్‌ను తెలియచేస్తుంది. సాధారణంగా మొదటి క్యాండిల్ పెద్దగా, రెండవ క్యాండిల్ చిన్నదిగా ఉంటుంది. ఇక్కడ ఒకే ప్రైస్ లెవల్ అనగా క్లోసింగ్, హైప్రైస్ లేదా లోప్రైస్ కాకుండా కాంబినేషన్ ప్రైస్ కూడా కావచ్చు. ఈ పాటర్న్‌ను ట్రెండ్ పై భాగంలో ఏర్పాటు జరిగితే ట్వీజర్ టాప్ అని, క్రింది భాగంలో ఏర్పాటు జరిగితే ట్వీజర్ బాటం అంటారు. ఇది నమ్మకమైన ట్రెండ్ రివర్సల్ పాటర్న్.

## 3. బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్
## (Bullish Engulfing Patterns)


బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్ రివర్సల్ పాటర్న్. ఇది రెండు వ్యతిరేకమైన కలర్ కలిగిన క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్ సాధారణంగా డౌన్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు అవుతుంది. బుల్లిష్ ఇంగుల్ఫింగ్ అనేది మొదట బ్లాక్ క్యాండిల్ తర్వాత వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం వలన పాటర్న్ ఏర్పాటు కావడం జరుగుతుంది. బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు జరిగిన మరుసటి రోజు వైట్ క్యాండిల్ ఏర్పడి ప్రైస్ అనేది క్రితం ముగింపు కంటే దిగువన ఓపెన్ కాబడి, క్లోజ్ అనేది క్రితం ఓపెన్ కంటే పైన జరుగుతుంది. అనగా వైట్ క్యాండిల్ పూర్తిగా క్రితం రోజు ఏర్పాటు కాబడిన బ్లాకు క్యాండిల్‌ని మింగివేసిన విధంగా ఉంటుంది. ఇక్కడ వైట్ క్యాండిల్ యొక్క ఓపెన్ లేదా క్లోజ్ అనేది క్రితం రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ యొక్క ఓపెన్ లేదా క్లోజ్ లలో ఏదైనా ఒక్కదానితో సమానంగా ఉంటుంది కాని రెండిటితో మాత్రం కాదు.




Bullish Engulfing Pattern




Bullish Engulfing pattern - a definite chang of investor sentiment


Bullish Engulfing Pattern
confirmation
buy


1.
2.
5
4
3.
1. down trend
2.bearish candle
3. gap down
4. bullish candle
5.close above previous
bearish candle
Bullish engulfing pattern

- ఈ పాటర్న్ లో మొదట బ్లాక్ క్యాండిల్ తర్వాత వైట్ క్యాండిల్ తో ఏర్పాటు కావడం జరుగుతుంది. అనగా ఈ పాటర్న్ రెండు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పడుతుంది.

- వైట్ క్యాండిల్ లాంగ్ బాడీ కలిగి ఉండి మొదటి క్యాండిల్‌ను పూర్తిగా కవర్ చేయడం జరుగుతుంది. ఇక్కడ షాడో లకు అంత ప్రాముఖ్యత అవసరం లేదు.

- రెండవ క్యాండిల్ యొక్క కలర్ మొదటి క్యాండిల్ కలర్‌కు వ్యతిరేకంగా ఉండును. మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్‌ను సూచించును. రెండవ క్యాండిల్ రివర్స్ కాబడుతున్న ట్రెండ్‌ని తెలియచేస్తుంది. ఇక్కడ మొదటి క్యాండిల్ యొక్క బాడీ దోజి లేదా అతి చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ఐనచో ఇది మినహాయింపు కలదు.

- లార్జ్ బాడీ కలిగిన క్యాండిల్ స్మాల్ బాడీ కలిగిన క్యాండిల్‌ను ఇంగుల్ఫింగ్ చేయును. మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాకు క్యాండిల్ కొనసాగుతున్న ట్రెండ్‌ను సూచించును. రెండవ రోజు ఏర్పాటు కాబడినటువంటి వైట్ క్యాండిల్ కొత్తగా ఏర్పాటు కాబడుతున్న ట్రెండ్ ను తెలియచేయును.

- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు.

- ఇంగుల్ఫింగ్ చేస్తున్నటువంటి క్యాండిల్ క్రితం రోజులలో ఏర్పాటు కాబడినటువంటి ఒక్కటి కంటే ఎక్కువ క్యాండిల్స్‌ను కూడా ఇంగుల్ఫింగ్ చేయవచ్చు.

- ఇంగుల్ఫింగ్ చేస్తున్నటువంటి క్యాండిల్ ముందు రోజు ఏర్పాటు కాబడినటువంటి క్యాండిల్ బాడీని మరియు షాడోలను కూడా కవర్ చేసినచో అప్పుడు ఆ సిగ్నల్ మరింత ప్రభావితంగా ఉండును.

- మొదటి రోజు ముగింపు కంటే రెండవ రోజు ఎంత గ్యాప్ డౌన్ ఓపెనింగ్ జరిగితే ట్రెండ్ రివర్సలంత స్ట్రాంగ్‌గా ఉండును.

- డౌన్ ట్రెండ్ కొనసాగుతున్న సమయంలో ఇంగుల్ఫింగ్ ఏర్పాటు కాబడే సమయంలో ప్రైస్ నిన్నటి ముగింపు కంటే దిగువన ఓపెన్ కాబడి తర్వాత కొనుగోలుదారులు ప్రవేశించి ప్రైస్‌ని క్రితం ప్రారంభం కంటే పైకి తీసుకు వెళ్ళడంతో ఈ పాటర్న్ ఏర్పాటు కాబడుతుంది.


- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.

- ఈ పాటర్న్‌కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం. వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది.

- ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి అంటే మూడవ రోజు ప్రైస్ బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు ఉన్న బ్లాక్ క్యాండిల్ ప్రైస్ కంటే పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం కాని జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకోవచ్చు. మరో రకంగా ప్రైస్ రెండవ రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ కంటే పైన ట్రెడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం కాని క్లోసింగ్ జరగడం కాని జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకోవచ్చు.

# 4. బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్
# (Bearish Engulfing Patterns)

బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్స్ రివర్సల్ పాటర్న్. ఇది రెండు వ్యతిరేకమైన కలర్ కలిగిన క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ అప్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు అవుతుంది. బెరిష్ ఇంగుల్ఫింగ్ అనేది మొదటి వైట్ క్యాండిల్ తర్వాత బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. వైట్ క్యాండిల్ ఏర్పాటు జరిగిన మరుసటి రోజు ప్రైస్ అనేది క్రితం ముగింపు కంటే పైన  ఓపెన్ కాబడి, క్లోజ్ అనేది క్రితం ఓపెన్ కంటే దిగువన జరుగుతుంది. అనగా బ్లాక్ క్యాండిల్ పూర్తిగా క్రితం రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ని మింగివేసిన విధంగా ఉంటుంది. ఇక్కడ బ్లాక్ క్యాండిల్ యొక్క ఓపెన్ లేదా  క్లోజ్ అనేది క్రితం రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ యొక్క ఓపెన్ లేదా క్లోజ్ లలో ఏదైనా ఒక్కదానితో సమానంగా ఉంటుంది. కాని రెండిటితో మాత్రం కాదు.




## Bearish Engulfing Pattern

Bearish Engulfing pattern, a clear ominous pattern.

- ఈ పాటర్న్‌లో మొదట వైట్ క్యాండిల్ తర్వాత బ్లాక్ క్యాండిల్‌తో ఏర్పాటు కావడం జరుగుతుంది. అనగా ఈ పాటర్న్ రెండు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పడుతుంది.
- బ్లాక్ క్యాండిల్ లాంగ్ బాడీ కలిగి ఉండి మొదటి క్యాండిల్‌ను పూర్తిగా కవర్ చేయడం జరుగుతుంది. ఇక్కడ షాడో లకు అంత ప్రాముఖ్యత అవసరం లేదు.
- రెండవ క్యాండిల్ యొక్క కలర్ మొదటి క్యాండిల్ కలర్‌కు వ్యతిరేకంగా ఉండును. మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్‌ను

సూచించును. రెండవ క్యాండిల్ రివర్స్ కాబడుతున్న ట్రెండ్‌ని తెలియచేస్తుంది. ఇక్కడ మొదటి క్యాండిల్ యొక్క బాడీ దోజి లేదా అతి చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ఐనచో ఇది మినహాయింపు కలదు.

- లార్జ్ బాడీ కలిగిన క్యాండిల్ స్మాల్ బాడీ కలిగిన క్యాండిల్‌ను ఇంగుల్ఫింగ్ చేయును. మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్‌ను సూచించును. రెండవ రోజు ఏర్పాటు కాబడినటువంటి బ్లాక్ క్యాండిల్ కొత్తగా ఏర్పాటు కాబడుతున్న ట్రెండ్ ను తెలియచేయును.

- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు.

- ఇంగుల్ఫింగ్ చేస్తున్నటువంటి క్యాండిల్ బాడీ క్రితం రోజులలో ఏర్పాటు కాబడినటువంటి ఒక్కటి కంటే ఎక్కువ క్యాండిల్స్‌ను కూడా ఇంగుల్ఫింగ్ చేయవచ్చు.

- ఇంగుల్ఫింగ్ చేస్తున్నటువంటి క్యాండిల్ ముందు రోజు ఏర్పాటు కాబడినటువంటి క్యాండిల్ బాడీని మరియు షాడోలను కూడా కవర్ చేసినచో అప్పుడు ఆ సిగ్నల్ మరింత ప్రభావితంగా ఉండును.

- క్రితం రోజు ముగింపు కంటే ఎంత గ్యాప్ అప్ ఓపెనింగ్ జరిగితే ట్రెండ్ రివర్సలంత స్ట్రాంగ్‌గా ఉండును.

- అప్ ట్రెండ్ కొనసాగుతున్న సమయంలో, ఇంగుల్ఫింగ్ ఏర్పాటు కాబడే సమయంలో ప్రైస్ నిన్నటి ముగింపు కంటే పైన ఓపెన్ కాబడి తర్వాత అమ్మకందారులు ప్రవేశించి ప్రైస్‌ని క్రితం ప్రారంభం కంటే క్రిందకు తీసుకు వెళ్ళడంతో ఈ పాటర్న్ ఏర్పాటు కాబడుతుంది.


- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.
- ఈ పాటర్న్‌కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం, బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- ఇక్కడ నిర్దారణను సులభంగా చెప్పాలి అంటే మూడవ రోజు ప్రైస్ బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ ప్రైస్ కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం జరగాలి లేదా క్లోసింగ్ జరగడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకోవచ్చు.


## 5. హమర్ (Hammer)


హేమర్ ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది. దీనిని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఇది రివర్సల్ పాటర్న్. ఇది పై వైపు చిన్న బాడీ కలిగి ఉండి క్రింది వైపు బాడీకి రెండింతల షాడో కలిగి ఉంటుంది. పై వైపు చిన్న షాడో లేక అసలు షాడో ని కలిగి ఉండకపోవచ్చు. ఇది ఎక్కువగా డౌన్ ట్రెండ్ ముగింపు దశలో ఏర్పాటు అవుతుంది. అనగా బయ్యర్స్ మెల్లగా ప్రవేశిస్తున్నారు అని అర్థం. క్యాండిల్ యొక్క కలర్ ఇక్కడ ముఖ్యం కాదు కాని వైట్ క్యాండిల్, బ్లాక్ క్యాండిల్ కంటే అధిక బుల్లిష్ లక్షణాలు కలిగి ఉంటుది. ఈ సిగ్నల్ నిర్థారించడానికి మరుసటి రోజు పాజిటీవ్ ట్రేడింగ్ డే కావలెను.

మార్కెట్‌లో ప్రస్తుతం డౌన్ ట్రెండ్ కొనసాగుతూ వాతావరణం మొత్తం బెరిష్ ట్రెండ్ లో ఉండటంతో ప్రైస్ గ్యాప్ డౌన్ లో ఓపెన్ కాబడి, ప్రైస్ ఇకా క్రిందకు దిగజారి ట్రేడింగ్ ప్రైస్ కనిష్ఠ స్థాయి వద్ద ట్రేడ్ జరుగుతుంటుంది. ప్రైస్ అప్పటికీ బేర్స్ కంట్రోల్ లో కొనసాగుతుంది. అప్పుడు నెమ్మదిగా బుల్స్ ప్రవేశించి ప్రైస్‌ని ఆ రోజు యొక్క గరిష్ఠ స్థానానికి తీసుకు వెళ్లడంతో పైన చిన్న బాడీ ఏర్పాటు అవుతుంది. దీనితో పైన చిన్న బాడీ కలిగి ఉండి క్రింది వైపు

దానికి రెట్టింపు షాడో కలిగినటువంటి క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఇప్పుడు మార్కెట్ పై బేర్స్ యొక్క కంట్రోల్ ప్రశ్నార్థకం అవుతుంది. మరుసటి దినం ప్రైస్ గ్యాప్ అప్ లో ప్రారంభం కావడంతో మార్కెట్ బుల్స్ యొక్క కంట్రోల్ కి వచ్చినట్టు నిర్ధారణ జరుగుతుంది.




buy
confirmation

HAMMER


1.down trend
2.lower shadow at least
twice as big as real
body
3.real body bullish or
bearish,better if bullish
Hammer

- ఈ పాటర్న్ ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది. ఈ క్యాండిల్‌లో క్రింది వైపు షాడో బాడీ కంటే సుమారు రెండింతలు అధికంగా ఉంటుంది. బాడీ అనేది పై వైపు ఉంటుంది.
- బాడీ తప్పనిసరిగా పై వైపు మాత్రమే ఉండవలెను. ఇక్కడ బాడీ యొక్క కలరు ముఖ్యం కాదు. కాని బ్లాకు బాడీ కలిగిన క్యాండిల్ కంటే, వైట్ బాడీ కలిగిన క్యాండిల్ అధిక బుల్లిష్ లక్షణాలు కలిగి ఉంటుంది.
- బాడీకి పై వైపు ఎలాంటి షాడో ఉండదు. ఒక వేళ ఉన్నచో అతి చిన్నగా ఉండును.
- హమర్ క్యాండిల్‌ను నిర్ధారించుటకు మరుసటి దినం తప్పనిసరిగా బుల్లిష్ డే కావలెను.
- క్రింది వైపు షాడో ఎంత పొడవు ఉంటే రివర్సల్ అనేది అంత స్ట్రాంగ్ గా జరుగుతుంది.
- హమర్ సిగ్నల్ ఏర్పాటు కాబడే రోజు క్రితం రోజు క్లోసింగ్ కంటే కూడా, గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగి మరుసటి రోజు గ్యాప్ అప్ ప్రారంభం జరిగినచో రివర్సల్ స్ట్రాంగ్ గా ఉండును.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్
- ఈ పాటర్న్ కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం. వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది. ఈ విధంగా జరిగితే మార్కెట్ పై బేర్స్ యొక్క కంట్రోల్ తగ్గి బుల్స్ కంట్రోల్ లోకి వచ్చినట్టు.


- ఇక్కడ నిర్దారణను సులభంగా చెప్పాలి అంటే హామర్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు రోజు గల క్యాండిల్ కంటే ప్రైస్ పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.


## 6. హ్యాంగింగ్ మ్యాన్ (Hanging man)

హ్యాంగింగ్ మ్యాన్ కూడా ఒక క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది. ఇది రివర్సల్ పాటర్న్. దీనిని కూడా చాలా సులభంగా గుర్తించవచ్చు. ఇది పైవైపు చిన్న బాడీ కలిగి ఉండి క్రింది వైపు బాడీకి రెండింతల షాడో కలిగి ఉంటుంది. పై వైపు చిన్న షాడో లేక అసలు షాడో ని కలిగి ఉండకపోవచ్చు. ఇది ఎక్కువగా అప్ ట్రెండ్ పైభాగంలో ఏర్పాటు అవుతుంది. అనగా సెల్లర్స్ మెల్లగా ప్రవేశిస్తున్నారు అని అర్థం. క్యాండిల్ యొక్క కలర్ ఇక్కడ ముఖ్యం కాదు. కాని బ్లాక్ క్యాండిల్ వైట్ క్యాండిల్ కంటే అధిక బెరిష్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ సిగ్నల్ నిర్ధారించడానికి మరుసటి రోజు నెగిటివ్ ట్రేడింగ్ దే కావలెను. హామర్ మరియు హంగింగ్ మ్యాన్ చూడటానికి ఒకేలా ఉన్న వీటిని సులభంగా గుర్తుపెట్టుకొనే విధానం డౌన్ ట్రెండ్‌లో బాటం వద్ద ఏర్పాటు కాబడితే దానిని హామర్ అని, అప్ ట్రెండ్‌లో టాప్ వద్ద ఏర్పాటు కాబడితే దానిని హంగింగ్ మ్యాన్ అని అంటారు.

మార్కెట్ లో ప్రస్తుతం అప్ ట్రెండ్ కొనసాగుతూ వాతావరణం మొత్తం బుల్లిష్ ట్రెండ్ లో ఉండటంతో ప్రైస్ గ్యాప్ అప్ లో ఓపెన్ కాబడిన తర్వాత ప్రైస్ క్రిందకు దిగజారి పోవడంతో మార్కెట్ బేర్స్ కంట్రోల్ కి వెళ్ళుతుంది. కాని మరల బుల్స్ ప్రవేశించి ప్రైస్ ని పైకి తీసుకువెళ్ళడం జరుగుతుంది. దీనితో పైన చిన్న బాడి కలిగి ఉండి క్రింది వైపు దానికి రెట్టింపు షాడో కలిగినటువంటి క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఇప్పటికి మార్కెట్ బుల్స్ కంట్రోల్ లో ఉన్నప్పటికి క్యాండిల్ క్రింది వైపు ఏర్పాటు కాబడినటువంటి లాంగ్ షాడో


బేర్స్ ప్రవేశాన్ని తెలియచేస్తుంది. మరుసటి రోజు గ్యాప్ డౌన్ ప్రారంభం లేదా నెగెటివ్ క్లోసింగ్ జరిగినచో సిగ్నల్ నిర్ధారణ జరిగినట్టు.




A Hanging Man indicates the lak of buying at the top

# HANGING MAN


confirmation
sell



Hanging man
1 up trend
2 gap up
3 lower shadow at least
twice as big as a real body
4 real body bullish or bearish,
better if bearish.
5 confirmation candle


- ఈ పాటర్న్ ఒకే క్యాండిల్ తో ఏర్పాటు అవుతుంది. ఇక్కడ క్యాండిల్ యొక్క బాడీ పై వైపు ఏర్పాటు కాబడి, క్రింది వైపు షాడో బాడీ కంటే కనీసం రెండింతలు పెద్దదిగా ఉంటుంది.
- క్యాండిల్ బాడీ తప్పనిసరిగా పై వైపు మాత్రమే ఉండవలెను. ఇక్కడ క్యాండిల్ యొక్క బాడీ కలరు ముఖ్యం కాదు, కాని వైట్ బాడీ కంటే బ్లాకు బాడీ అధిక బుల్లిష్ లక్షణాలు కలిగి ఉంటుంది.
- క్యాండిల్ బాడీకి పై వైపు ఎలాంటి షాడో ఉండదు. ఒక వేళ ఉన్నచో అతి చిన్నగా ఉండును.
- హంగింగ్ మ్యాన్ క్యాండిల్‌ను నిర్ధారించుటకు మరుసటి దినం తప్పనిసరిగా బెరిష్ డే కావలెను. లేదా గ్యాప్ డౌన్‌లో ప్రారంభం కాబడి కనిష్ఠ స్థాయి వద్ద ప్రైస్ క్లోజ్ కాబడవలెను.
- క్రింది వైపు షాడో ఎంత పొడవు ఉంటే రివర్సల్ అనేది అంత స్ట్రాంగ్ గా జరుగుతుంది.
- హంగింగ్ మ్యాన్ సిగ్నల్ ఏర్పాటు కాబడే రోజు క్రితం రోజు క్లోసింగ్ కంటే కూడా గ్యాప్ అప్ ప్రారంభం జరిగి మరుసటి రోజు గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగినచో రివర్సల్ స్ట్రాంగ్ గా ఉండును.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్
- ఈ పాటర్న్ కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం. బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది. ఈ విధంగా జరిగితే మార్కెట్ పై బుల్స్ యొక్క కంట్రోల్ తగ్గి బేర్స్ కంట్రోల్ లోకి వచ్చినట్టు.
- ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి అంటే హంగింగ్ మ్యాన్ పాటర్న్

ఏర్పాటు కావడానికి ముందు రోజు గల క్యాండిల్ కంటే ప్రైస్ దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.


# 7. ఇన్వర్టెడ్ హామర్ (Inverted Hammer)

ఇన్వర్టెడ్ హమర్ అనేది సాధారణంగా డౌన్ ట్రెండ్ సమయంలో ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. ఇది గ్యాప్ డౌన్ లో ప్రారంభం కాబడి, తర్వాత బయ్యర్స్ ప్రవేశించడంతో ప్రైస్ పైకి వెళ్లడం జరుగుతుంది. కాని ప్రైస్ మరల క్రిందకు దిగజారడం తో క్యాండిల్ క్రింద భాగంలో చిన్న బాడీ కలిగి ఉండి పైవైపు బాడీకి రెడింతల పొడవు కలిగిన లాంగ్ షాడో ఏర్పాటు అవుతుంది. క్రింది వైపు షాడో లు లేకపోవడం లేదా ఉన్న అతి చిన్న షాడోలను కలిగి ఉంటుంది.






An Inverted Hammer shows that the buyers were stepping in.






- ఈ పాటర్న్ కూడా ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది. సాధారణంగా మార్కెట్ డౌన్ ట్రెండ్‌లో ఉంటుంది. పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు రోజు బెరిష్ డే అవుతుంది.

- పాటర్న్ ఏర్పాటు కాబడే రోజు చిన్న బాడీ కలిగి పై వైపు లాంగ్ షాడో ఉంటుంది. ఇక్కడ క్యాండిల్ కలర్ ముఖ్యంగా కాదు కాని ముందు రోజు క్యాండిల్ మాత్రం బ్లాక్ క్యాండిల్ కావలెను.

- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే రోజు గ్యాప్ డౌన్ లో ప్రారంభం కావలసిన అవసరం లేదు.

- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.


- ఈ పాటర్న్‌కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం, వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్


వలన అవుతుంది. ఈవిధంగా జరిగితే మార్కెట్ పై బేర్స్ యొక్క కంట్రోల్ తగ్గి బుల్స్ కంట్రోల్ లోకి వచ్చినట్టు

– ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి అంటే ఇన్వర్టెడ్ హామర్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు రోజు గల క్యాండిల్ ప్రైస్ కంటే, పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.


## 8. ప్రైసింగ్ హామర్ (Piercing Pattern)

ప్రైసింగ్ పాటర్న్ బుల్లిష్ రివర్సల్ పాటర్న్. ప్రైసింగ్ పాటర్న్ అనేది డౌన్ ట్రెండ్ మార్కెట్ లో రెండు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్ కు నిదర్శనంగా బ్లాకు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. రెండవ క్యాండిల్ మొదటి క్యాండిల్ కంటే దిగువన ప్రారంభవం కాబడి క్లోసింగ్ అనేది మొదటి క్యాండిల్ సగ భాగం కంటే పైన అవుతుంది. మార్కెట్‌లో ప్రధానంగా డౌన్ ట్రెండ్ కొనసాగుతూ పరిస్థితి మొత్తం బేర్స్‌కు అనుకూలంగా ఉంటుంది. దానికి తగినట్టుగా మొదటి రోజు ప్రైస్ బాగా పతనమై బ్లాకు క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు కూడా గ్యాప్ డౌన్ లో ప్రారంభం జరగడమే కాకుండా ప్రైస్ మరింత దిగజారుతుంది. కాని తర్వాత ప్రైస్ అక్కడి నుండి రివర్స్ కాబడి, మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాకు క్యాండిల్ సగభాగం కంటే పైననే క్లోజ్ కాబడుతుంది. మరుసటి రోజు గ్యాప్ అప్ కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ జరగడంతో పూర్తి నిర్ధారణ జరుగుతుంది. ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్.




A Piercing pattern shows a surge in buying


piercing line
buy
confirmation


2
1
piercing pattern
5.
4
3.
1.down trend
2.bearish candle.
3.gap down
4.bullish candle
5.close above 50% of previous
day bearish candle

ప్రైసింగ్ పాటర్న్ రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. ఈ పాటర్న్‌లో మొదటి క్యాండిల్ యొక్క కలర్ బ్లాక్ రెండవ క్యాండిల్ యొక్క కలర్ వైట్.


- డౌన్ ట్రెండ్ అనేది కొంత కాలం నుండి స్పష్టముగా కొనసాగుతుంది. డౌన్ ట్రెడ్ చివరలో లాంగ్ బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది.
- రెండవ రోజు మొదటి ట్రేడింగ్ జరిగిన ప్రైస్ కంటే దిగువన ప్రారంభం కావడం జరుగుతుంది కాని, క్లోసింగ్ మాత్రం మొదటి క్యాండిల్‌లో సగానికంటే పైన జరుగుతుంది.
- ఎంత లాంగ్ బ్లాక్ క్యాండిల్ మరియు లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కాబడితే రివర్సల్ అంత బలంగా జరుగుతుంది.
- మొదటి రోజు ముగింపు కంటే రెండవ రోజు ఎంత ఎక్కువగా గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగితే అంతగా రివర్సల్ అవకాశం కలదు.
- రెండవ రోజు ఏర్పాటు కాబడే వైట్ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు బ్లాక్ క్యాండిల్ బాడీ భాగంలో ఎంత ఎక్కువగా క్లోజ్ కాబడితే అనగా సగానికంటే ఎంత పైన క్లోజ్ కాబడితే అంత స్ట్రాంగ్‌గా రివర్సల్ ఉంటుంది.
- ఈ రెండు క్యాండిల్‌లు ఏర్పాటు జరిగే సమయంలో వాల్యూం పరిమాణం పెరగడం కూడా ట్రెండ్ రివర్సల్ జరగడాన్ని నిర్ధారిస్తుంది.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్. అంతే కాకుండా, ఈ పాటర్న్ స్ట్రాంగ్ రివర్సల్ పాటర్న్.
- ఈ పాటర్న్‌కు నిర్ధారణ అవసరం. ఈ నిర్దారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం, వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది.


- ఇక్కడ నిర్ధారణ సులభంగా చెప్పాలి అంటే మూడవ రోజు ప్రైస్ ప్రైసింగ్ పాటర్న్ లో గల మొదటి బ్లాక్ క్యాండిల్ ప్రారంభం కంటే ప్రైస్ పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు. ఒక వేళ రిస్కు తీసుకోగలిగితే రెండవ రోజు ఏర్పాటు కాబడే, వైట్ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాడిన బ్లాక్ క్యాండిల్ సగభాగం కంటే పైన ట్రేడింగ్ జరుగుతూ నొలదొక్కుకోవడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే సమయంలో ఒక విషయం గుర్తుంచు కోవాలి. రెండవ రోజు ఏర్పాటు కాబడే వైట్ క్యాండిల్ క్లోసింగ్, మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ ప్రారంభం తో సమానంగా కాని, ప్రారంభం కంటే పైన కాని జరిగితే అప్పుడు ఈ ప్రైసింగ్ పాటర్న్ కాకుండా బుల్లిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ ఏర్పడగలదు.

## 9. డార్క్ క్లౌడ్ కవర్ (Dark Cloud Cover)

డార్క్ క్లౌడ్ కవర్ పాటర్న్ అనేది బెరిష్ రివర్సల్ పాటర్న్. డార్క్ క్లౌడ్ పాటర్న్ అనేది అప్ ట్రెండ్ మార్కెట్ లో రెండు క్యాండిల్ ల కలయిక వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్‌కు నిదర్శనంగా వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. రెండవ క్యాండిల్ మొదటి క్యాండిల్ కంటే పైన గ్యాప్ ఆప్‌లో ప్రారంభం కాబడి, క్లోసింగ్ అనేది మొదటి క్యాండిల్ సగ భాగం కంటే క్రింద అవుతుంది. మార్కెట్‌లో ప్రధానంగా అప్ ట్రెండ్ కొనసాగుతూ పరిస్థితి మొత్తం బుల్స్‌కు అనుకూలంగా ఉంటుంది. దానికి తగినట్టుగా మొదటి రోజు ప్రైస్ బాగా పెరిగి వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు కూడా గ్యాప్ అప్ లో ప్రారంభం జరగడమే కాకుండా ప్రైస్ మరింత పెరుగుతుంది. కాని, తర్వాత ప్రైస్ అక్కడి నుండి రివర్స్ కాబడి మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ సగ భాగం కంటే క్రిందనే క్లోజ్ కాబడుతుంది. మరుసటి రోజు గ్యాప్ డౌన్ ప్రారంభం కావడం


లేదా లోయర్ క్లోసింగ్ జరగడంతో పూర్తి నిర్ధారణ జరుగుతుంది. ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్ ఒక వేళ రెండవ రోజు క్లోసింగ్ మొదటి రోజు ఓపెన్ వద్ద లేదా అంతకంటే దిగువన క్లోజ్ ఐనచో అది బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ కాగలదు. ఈ పాటర్న్ ప్రైసింగ్ పాటర్న్‌కు వ్యతిరేకంగా ఉంటుంది.




The Dark Cloud Cover signal looks ominous at the end of an uptrend.

## Dark Cloud Cover







- డార్క్ క్లౌడ్ కవర్ పాటర్న్ రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. ఈ పాటర్న్ లో మొదటి క్యాండిల్ యొక్క కలర్ వైట్ రెండవ క్యాండిల్ యొక్క కలర్ బ్లాక్.
- అప్‌ట్రెండ్ అనేది కొంత కాలం నుండి స్పష్టము గా కొనసాగుతుంది. అప్ ట్రెండ్ చివరలో లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది.
- రెండవ రోజు మొదటి ట్రేడింగ్ జరిగిన ప్రైస్ కంటే పైన గ్యాప్ అప్ లో ప్రారంభం కావడం జరుగుతుంది. క్లోసింగ్ మొదటి క్యాండిల్ లో సగ భాగానికంటే క్రింద జరుగుతుంది.
- ఎంత లాంగ్ వైట్ క్యాండిల్ మరియు లాంగ్ బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కాబడితే రివర్సల్ అంత బలంగా జరుగుతుంది.
- మొదటి రోజు ముగింపు కంటే రెండవ రోజు ఎంత ఎక్కువగా గ్యాప్ అప్ ప్రారంభం జరిగితే అంతగా రివర్సల్ అవకాశం కలదు.
- రెండవ రోజు ఏర్పాటు కాబడే బ్లాక్ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ భాగంలో ఎంత ఎక్కువగా దిగువకు క్లోజ్ కాబడితే, అనగా సగాని కంటే ఎంత క్రింద క్లోజ్ కాబడితే అంత స్ట్రాంగ్ గా రివర్సల్ ఉంటుంది.
- ఈ రెండు క్యాండిల్‌లు ఏర్పాటు జరిగే సమయంలో వాల్యూం పరిమాణం పెరగడం కూడా ట్రెండ్ రివర్సల్ జరగడాన్ని నిర్ధారిస్తుంది.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్. అంతే కాకుండా, ఈ పాటర్న్ స్ట్రాంగ్ రివర్సల్ పాటర్న్.
- ఈ పాటర్న్ కు నిర్ధారణ అవసరం. ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.


- ఇక్కడ నిర్ధారణ సులభంగా చెప్పాలి అంటే మూడవ రోజు ప్రైస్. డార్క్ క్లౌడ్ పాటర్న్ లో గల మొదటి వైట్ క్యాండిల్ ప్రారంభం కంటే ప్రైస్ దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు. ఒక వేళ రిస్కు తీసుకోగలిగితే రెండవ రోజు ఏర్పాటు కాబడే బ్లాక్ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ సగభాగం కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.
- ఈ పాటర్న్ ప్రైసింగ్ పాటర్న్‌కు వ్యతిరేకంగా ఉంటుంది.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడి సమయంలో ఒక విషయం గుర్తుంచుకోవాలి. రెండవ రోజు ఏర్పాటు కాబడే బ్లాక్ క్యాండిల్ క్లోసింగ్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ప్రారంభం తో సమానంగా కాని ప్రారంభం కంటే దిగువన కాని జరిగితే అప్పుడు ఈ డార్క్ క్లౌడ్ కవర్ పాటర్న్ కాకుండా, బెరిష్ ఇంగుల్ఫింగ్ పాటర్న్ ఏర్పడగలదు.

## 10. బుల్లిష్ హరామి (Bullish Harami)


బుల్లిష్ హరామి అనే ఈ క్యాండిల్ పాటర్న్ డౌన్ ట్రెండ్ మార్కెట్‌లో రెండు క్యాండిల్ కలయికలతో ఏర్పాటు అవుతుంది. ఇది రివర్సల్ పాటర్న్ మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న డౌన్ ట్రెండు కి అనుగుణంగా లాంగ్ బ్లాకు క్యాండిల్ ఏర్పాటు కాబడుతుంది. రెండవ రోజు వైట్ కలర్ క్యాండిల్ ఏర్పడుతుంది. ఈ రెండవ క్యాండిల్ ఓపెన్ మరియు క్లోజ్ మొదటి క్యాండిల్ లోపలి భాగంలో జరుగును. జపనీస్ వారి ప్రకారం ఇది గర్భంతో ఉన్న స్త్రీ వలె ఉంటుంది. మొదటి లాంగ్ బ్లాక్ క్యాండిల్ కొనసాగుతున్న ట్రెండ్‌కి అనుగుణంగా, రెండవ వైపు క్యాండిల్ బయటకు పొడుచుకవచ్చిన పొట్టలాగ ఉంటుంది. మొదటి క్యాండిల్ లాంగ్ బ్లాక్ క్యాండిల్, రెండవ రోజు స్మాల్ వైట్ కలర్ క్యాండిల్ ఏర్పడుతుంది. రెండవ క్యాండిల్ ఏర్పటుకాబడిన ప్రదేశం మరియు దాని సైజు ట్రెండ్ రివర్సల్ ను ప్రభావితం చేస్తాయి.

ప్రస్తుతం డౌన్ ట్రెండ్ కొనసాగుతున్నప్పుడు ట్రెండ్ చివరలో బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మరుసటి రోజు బుల్స్ ప్రవేశంతో మార్కెట్ గ్యాప్ అప్ లో ప్రారంభం కావడం జరుగుతుంది. దానితో షార్ట్ కవరింగ్ కావడం జరిగి, ప్రైస్ మరింత పైకి వెళ్లి దాదాపు గరిష్ఠ స్థాయి వద్ద క్లోజ్ కాబడుతుంది.




The Bullish Harami reveal


BULLISH
HARAMI
buy
confirmation


bullish harami
ksriniwaas@gmail.com
1.down trend
2 .bearish candle
3.gap up
4.small bullish candle.

- ఈ బుల్లిష్ హరామి పాటర్న్ డౌన్ ట్రెండ్ సమయంలో రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. మొదటి క్యాండిల్ బ్లాక్ కలర్ కలిగి పెద్దగిగా ఉంటుంది. రెండవ క్యాండిల్ వైట్ కలర్ కలిగి చిన్నదిగా ఉంటుంది.

- కొంత కాలం నుండి డౌన్ ట్రెండ్ చాలా స్పష్టంగా కొనసాగుతూ ఉంటుంది. డౌన్ ట్రెండ్ చివరలో లాంగ్ బ్లాకు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది.

- రెండవ రోజు ప్రారంభం మొదటి రోజు క్లోసింగ్ కంటే పైన ప్రారంభం అవుతుంది. అనగా గ్యాప్ అప్ ఓపెనింగ్ జరుగుతుంది మరియు క్లోసింగ్ మొదటి రోజు ప్రారంభం కంటే దిగువన జరుగుతుంది.

- రెండవ రోజు ఏర్పాటు కాబడిన క్యాండిల్ తప్పనిసరిగా మొదటి రోజు ఏర్పాటు కావబడిన క్యాండిల్ లోపలి భాగంలో మాత్రమే ఉండవెలను షాడోల తో సహ.

- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.

- ఈ హరామి పాటర్న్‌ను రివర్సల్ సిగ్నల్ గా నిర్ధారించుటకు తప్పనిసరిగా కన్వర్మేషన్ సిగ్నల్ కావలెను. ఇది మూడవ రోజు గ్యాప్ అప్ తో ప్రారంభం జరగడం కాని, లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడంతో కాని లేదా హయ్యర్ క్లోసింగ్ జరగడంతో కాని నిర్ధారణ జరుగుతుంది.


- బ్లాక్ క్యాండిల్ మరియు వైట్ క్యాండిల్ ఎంత లాంగ్‌గా ఉంటే రివర్సల్ అంత స్ట్రాంగ్ గా ఉంటుంది

- వైట్ క్యాండిల్ క్లోసింగ్ బ్లాక్ క్యాండిల్ పరిమాణంలో ఎంత పైన క్లోజ్ కాబడితే రివర్సల్ అంత స్ట్రాంగ్ గా ఉంటుంది.

– ఇక్కడ నిర్ధారణ సులభంగా చెప్పాలి. అంటే మూడవ రోజు ప్రైస్, బుల్లిష్ హరామి పాటర్న్‌లో గల మొదటి బ్లాక్ క్యాండిల్ ప్రారంభం కంటే ప్రైస్ పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేక క్లోసింగ్ జరగడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకోనవచ్చు.

## 11. బుల్లిష్ హరామి క్రాస్
## (Bullish Harami Cross)


బుల్లిష్ హరామి క్రాస్ అనే ఈ క్యాండిల్ పాటర్న్ డౌన్ ట్రెండ్ మార్కెట్‌లో రెండు క్యాండిల్స్ కలయికలతో ఏర్పాటు అవుతుంది. ఇది రివర్సల్ పాటర్న్. ఈ పాటర్న్ మొత్తం బుల్లిష్ హరామి పాటర్న్ లక్షణాలను కలిగి ఉంటుంది. బుల్లిష్ హరామి పాటర్న్ మరియు దీనికి గల ఒకే ఒక తేడా రెండవ క్యాండిల్ ఈ పాటర్న్ లో రెండవ క్యాండిల్ దోజి వలన ఏర్పాటు అవుతుంది.




# 12. బెరిష్ హరామి (Bearish Harami)

బెరిష్ హరామి పాటర్న్, బుల్లిష్ హరామి పాటర్న్ కు వ్యతిరేకంగా ఉంటుంది. బెరిష్ హరామి అనే ఈ క్యాండిల్ పాటర్న్ అప్ ట్రెండ్ మార్కెట్ లో రెండు క్యాండిల్స్ కలయికలతో ఏర్పాటు అవుతుంది. ఇది రివర్సల్ పాటర్న్ మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న అప్‌ట్రెండు కి అనుగుణంగా లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కాబడుతుంది. రెండవరోజు బ్లాక్ కలర్ క్యాండిల్ ఏర్పడుతుంది. ఈ రెండవ క్యాండిల్ ఓపెన్ మరియు క్లోజ్ మొదటి క్యాండిల్ లోపలి భాగంలో జరుగును. జపనీస్ వారి ప్రకారం ఇది గర్భం తో ఉన్న స్త్రీవలె ఉంటుంది. మొదటి లాంగ్ వైట్ క్యాండిల్ కొనసాగుతున్న ట్రెండ్‌కి అనుగుణంగా, రెండవ బ్లాక్ క్యాండిల్ బయటకు పొడుచుకువచ్చినా పొట్టలాగా ఉంటుంది. మొదటి క్యాండిల్ లాంగ్ వైట్ క్యాండిల్, రెండవ రోజు స్మాల్ బ్లాక్ కలర్ క్యాండిల్ ఏర్పడుతుంది. రెండవ క్యాండిల్ ఏర్పటుకాబడిన ప్రదేశం మరియు దాని సైజు ట్రెండ్ రివర్సల్‌ను ప్రభావితం చేస్తాయి.


ప్రస్తుతం అప్‌ట్రెండ్ కొనసాగుతున్నప్పుడు ట్రెండ్ చివరలో వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మరుసటి రోజు బేర్స్ ప్రవేశంతో మార్కెట్ గ్యాప్ డౌన్ లో ప్రారంభం కావడం జరుగుతుంది. దానితో అమ్మకాలు పెరిగి జరిగి ప్రైస్ మరింత క్రిందకు వెళ్లి దాదాపు కనిష్ఠ స్థాయి వద్ద క్లోజ్ కాబడుతుంది.




A bearish Harami shows that the buying had stopped.

## BEARISH HARAMI







- ఈ బెరిష్ హరామి పాటర్న్ రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. మొదటి క్యాండిల్ వైట్ కలర్ కలిగి పెద్దదిగా ఉంటుంది. రెండవ క్యాండిల్ బ్లాకు కలర్ కలిగి చిన్నదిగా ఉంటుంది.
- కొంత కాలం నుండి అప్ ట్రెండ్ చాలా స్పష్టంగా కొనసాగుతూ ఉంటుంది. అప్ ట్రెండ్ చివరలో లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది.
- రెండవ రోజు ప్రారంభం మొదటి రోజు క్లోసింగ్ కంటే దిగువన ప్రారంభం అవుతుంది అనగా గ్యాప్ డౌన్ ఓపెనింగ్ జరుగుతుంది మరియు క్లోసింగ్ మొదటి రోజు ప్రారంభం కంటే పైన జరుగుతుంది.
- రెండవ రోజు ఏర్పాటు కాబడిన క్యాండిల్ తప్పనిసరిగా మొదటి రోజు ఏర్పాటు కాబడిన క్యాండిల్ లోపలి భాగంలో మాత్రమే ఉండవలెను షాడోలతో సహా.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.
- ఈ హరామీ పాటర్న్ ను రివర్సల్ సిగ్నల్‌గా నిర్ధారించుటకు తప్పనిసరిగా కన్ఫర్మేషన్ సిగ్నల్ కావలెను. ఇది మూడవ రోజు గ్యాప్ డౌన్ జరగడంతో కాని, లాంగ్ బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడంతో గాని లేదా లోయర్ క్లోసింగ్ జరగడంతో కాని నిర్ధారణ జరుగుతుంది.
- వైట్ క్యాండిల్ మరియు బ్లాకు క్యాండిల్ ఎంత లాంగ్‌గా ఉంటే రివర్సల్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుంది.
- బ్లాక్ క్యాండిల్ క్లోసింగ్ వైట్ క్యాండిల్ పరిమాణంలో ఎంత క్రింద క్లోజ్ కాబడితే రివర్సల్ అంత స్ట్రాంగ్ గా ఉంటుంది.
- ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి. అంటే మూడవ రోజు ప్రైస్, బెరిష్ హరామి పాటర్న్‌లో గల మొదటి వైట్ క్యాండిల్ ప్రారంభం కంటే ప్రైస్ దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.

# 13. బెరిష్ హరామి క్రాస్ (Bearish Harami Cross)

బెరిష్ హరామి క్రాస్ అనే ఈ క్యాండిల్ పాటర్న్ అప్ ట్రెండ్ మార్కెట్ లో రెండు క్యాండిల్ కలయికలతో ఏర్పాటు అవుతుంది. ఇది రివర్సల్ పాటర్న్ ఈ పాటర్న్ మొత్తం బెరిష్ హరామి పాటర్న్ లక్షణాలను కలిగి ఉంటుంది. బెరిష్ హరామి పాటర్న్ మరియు దీనికి గల ఒకే ఒక తేడా రెండవ క్యాండిల్. ఈ పాటర్న్‌లో రెండవ క్యాండిల్ దోజి వలన ఏర్పాటు అవుతుంది.





# 14. మార్నింగ్ స్టార్ (Morning Star)

మార్నింగ్ స్టార్ పాటర్న్ బాటం రివర్సల్ సిగ్నల్. ఇది చాలా స్పష్టమైన డౌన్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు కావడం జరుగుతుంది. మార్నింగ్ పాటర్న్ అనగా సూర్యోదయం కాబోతుంది, మంచి రోజులు రాబోతున్నాయి. అని అర్థం. అంటే ప్రైస్ పైకి వెళ్ళబోతుంది అని అర్థం. ఇది మూడు క్యాండిల్‌ల కలయిక వలన ఏర్పాటు అవుతుంది. మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న డౌన్ ట్రెండ్ కి అనుగుణంగా లాంగ్ బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు గ్యాప్ డౌన్ ప్రారంభం కాబడి ట్రేడింగ్ అతి తక్కువ పరిమాణం లో జరగడంతో చిన్న బాడీ కలిగినటువంటి క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ రెండవ రోజు ఏర్పాటు కాబడినటువంటి చిన్న బాడీ కలిగిన క్యాండిల్ యొక్క కలర్ బ్లాక్ లేదా వైట్ ఏదైనా కావచ్చు. రెండవ రోజు చిన్న బాడీ తో ఏర్పాటు ఐన ఈ క్యాండిల్ బుల్స్ మరియు బేర్స్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోవడాన్ని తెలియచేస్తుంది. ఈ రెండవ రోజు స్టార్ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు మూడవ రోజు గ్యాప్ అప్ తో వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మూడవ రోజు ఏర్పాటు కాబడినటువంటి ఈ వైట్ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ లో సగ భాగానికి పైన క్లోజ్ కావడం జరుగుతుంది. స్టార్ క్యాండిల్ ఏర్పాటు కాబడటానికి ముందు గ్యాప్ డౌన్ తర్వాత గ్యాప్ అప్ జరుగుతుంది. అనగా రెండు సమయాలలో గ్యాప్ అనేది తప్పనిసరి మార్నింగ్ స్టార్‌ను గుర్తుపట్టడం చాలా సులభం.


మార్కెట్ డౌన్ ట్రెండ్‌లో కొనసాగుతూ, అమ్మకాలు అతిగా జరుగుతూ, ఒక భయానక వాతావరణ ఉన్న సమయంలో ట్రెండ్‌కి అనుగుణంగా బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మరుసటి రోజు కూడా అమ్మకాలు కొనసాగుతాయి. కాని చివరలో తక్కువ స్థాయిల వద్ద కొనుగోళ్ళు జరగడంతో బుల్స్ మెల్లగా ప్రవేశించటంతో పాటు మూడవ రోజు భారీ కొనుగోళ్ళు

కొనసాగడంతో ప్రైస్ మొదటి రోజు ట్రేడింగ్ జరిగిన రేంజ్ లోకి ప్రవేశిస్తుంది. దీనితో ప్రైస్ బుల్స్ కంట్రోల్ లోకి రావడం జరుగుతుంది. మార్నింగ్ స్టార్ పాటర్న్ అనేది మూడు రోజుల పాటర్న్ దీనిని సులభంగా గుర్తుపట్టవచ్చు. ఇది డౌన్ ట్రెండ్ దిగువ భాగంలో ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ పాటర్న్ స్ట్రాంగ్ ట్రెండ్ రివర్సల్ సిగ్నల్.






A Morning Star pattern has a symmetry that illustrates a change in investor's sentiment.






- మార్నింగ్ స్టార్ పాటర్న్ మూడు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే సమయంలో డౌన్ ట్రెండ్ స్పష్టంగా కొనసాగుతూ ఉంటుంది.
- మొదటి రోజు కొనసాగుతున్న ట్రెండ్ కి అనుగుణంగా బ్లాకు క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగి ట్రెండ్ పై సందేహం తో చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ క్యాండిల్ కలర్ బ్లాకు లేదా వైట్ కావచ్చు. ఈ క్యాండిల్ స్టార్ పాటర్న్ మాదిరిగా ఉంటుంది.
- మూడవ రోజు గ్యాప్ అప్ ప్రారంభం జరిగి వైట్ క్యాండిల్ ఏర్పాటు కాబడుతుంది. ఈ వైట్ క్యాండిల్ బుల్స్ ప్రవేశాన్ని తెలుపుతుంది. ఈ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాకు క్యాండిల్ సగ భాగం పైన క్లోజ్ అవుతుంది. మూడవ రోజు గ్యాప్ అప్ తప్పనిసరి మాత్రం కాదు.

- మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్, మూడవ రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ఎంత లాంగ్ గా ఉంటే రివర్సల్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుంది.

- రెండవ రోజు మార్కెట్‌పై సందేహంతో ఏర్పాటు కాబడే చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ప్రైస్ లో జరిగే రివర్సల్‌ను తెలియచేస్తుంది.

- మొదటి రోజు కు మరియు రెండవ రోజు మధ్య ఏర్పాటు కాబడే గ్యాప్, ప్రైస్ లో రివర్సల్ జరిగే అవకాశాన్ని తెలియ చేస్తుంది.

- స్టార్ డే (అనగా రెండవ రోజు) ముందు తరువాత ఏర్పడిన గ్యాప్ కూడా రివర్సల్‌ను తెలియచేస్తుంది.

- మూడవ రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ యొక్క క్లోసింగ్ కూడా రివర్సల్ ఎంత బలంగా జరుగుతన్నదో తెలియచేస్తుంది.


- ఈ పాటర్న్ స్ట్రాంగ్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్ ఈ పాటర్న్ ఏర్పాటు కావడంతోనే ట్రెండ్ రివర్సల్ జరిగినట్టు ఐనను నిర్ధారణ జరగడం మంచిది.

- ఈ నిర్ధారణ గ్యాప్ అప్ ప్రారంభం లేదా హయ్యర్ క్లోసింగ్ ద్వారా జరుగుతుంది.

ఇక్కడ నిర్ధారణ సులభంగా చెప్పాలి అంటే నాలుగవ రోజు ప్రైస్ మార్నింగ్ స్టార్ పాటర్న్ లో గల మొదటి క్యాండిల్ ప్రారంభం కంటే పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా పైన క్లోజ్ కావడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.

# 15. బుల్లిష్ మార్నింగ్ దోజి స్టార్
## (Bullish morning doji star)

మార్నింగ్ దోజి స్టార్ పాటర్న్ బాటం రివర్సల్ సిగ్నల్. ఇది స్పష్టమైన డౌన్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ పాటర్న్ మార్నింగ్ స్టార్ పాటర్న్ ను పోలి అదే లక్షణాలను కలిగి ఉంటుంది. రెండు పాటర్న్ ల మధ్య గల ఒకే ఒక తేడా, ఈ పాటర్న్ లో రెండవ రోజు ఏర్పాటు కాబడే క్యాండిల్ దోజి. అందువలన ఈ పాటర్న్ ను బుల్లిష్ మార్నింగ్ దోజి స్టార్ పాటర్న్ అంటారు.





# 16. ఈవినింగ్ స్టార్ (Evening Star)

ఈవినింగ్ స్టార్ పాటర్న్ అనేది టాప్ రివర్సల్ పాటర్న్. ఇది పూర్తిగా మార్నింగ్ స్టార్ కు వ్యతిరేకంగా ఉంటుంది. ఇది చాలా స్పష్టమైన అప్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈవినింగ్ స్టార్ పాటర్న్ అనగా చీకటి కాబోతుంది, చెడు రోజులు రాబోతున్నాయి అని అర్థం. అంటే, ప్రైస్ క్రిందకు దిగజారబోతున్నది అని అర్థం. ఇది మూడు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది మొదటి క్యాండిల్ ప్రస్తుతం కొనసాగుతున్న అప్ ట్రెండ్ కి అనుగుణంగా లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు గ్యాప్ అప్ ప్రారంభం కాబడి ట్రేడింగ్ అతి తక్కువ పరిమాణంలో జరగడంతో చిన్న బాడి కలిగినటువంటి క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ రెండవ రోజు ఏర్పాటు కాబడి నటువంటి చిన్న బాడీ కలిగిన క్యాండిల్ యొక్క కలర్ బ్లాక్ లేదా వైట్ ఏదైనా కావచ్చు. రెండవ రోజు చిన్న బాడీతో ఏర్పాటు ఐన ఈ క్యాండిల్ బుల్స్ మరియే బేర్స్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోవడాన్ని తెలియచేస్తుంది. ఈ రెండవ రోజు స్టార్ ఏర్పాటు కాబడిన రోజు, మూడవ రోజు గ్యాప్ డౌన్ తో బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మూడవ రోజు ఏర్పాటు కాబడినటువంటి ఈ బ్లాక్ క్యాండిల్, మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ లో సగభాగానికి క్రింద క్లోజ్ కావడం జరుగుతుంది. స్టార్ క్యాండిల్ ఏర్పాటు కాబడటానికి ముందు గ్యాప్ అప్ తర్వాత గ్యాప్ డౌన్ జరుగుతుంది. అనగా రెండు సమయాలలో గ్యాప్ అనేది ఉంటుంది. ఈవినింగ్ స్టార్‌ను గుర్తుపట్టడం చాలా సులభం.


మార్కెట్ అప్ ట్రెండ్‌లో కొనసాగుతూ కొనుగోళ్ళు అతిగా జరుగుతూ ఒక ఆశాజనక వాతావరణం ఉన్న సమయంలో ట్రెండ్‌కి అనుగుణంగా వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మరుసటి రోజు కూడా కొనుగోళ్ళు కొనసాగుతాయి కాని, చివరలో పై స్థాయిల వద్ద అమ్మకాలు జరగడంతో బేర్స్ మెల్లగా ప్రవేశించటంతో పాటు మూడవ రోజు భారీ అమ్మకాలు కొనసాగడంతో

ప్రైస్ మొదటి రోజు ట్రేడింగ్ జరిగిన రేంజ్‌లోకి ప్రవేశిస్తుంది. దీనితో ప్రైస్ బేర్స్ కంట్రోల్ లోకి రావడం జరుగుతుంది. ఈవినింగ్ స్టార్ పాటర్న్ అనేది మేడు రోజుల పాటర్న్ దీనిని సులభంగా గుర్తుపట్టవచ్చు. ఇది అప్ ట్రెండ్ పై భాగంలో ఏర్పాటు కావడం జరుగుతుంది.






The Evening star shows an obvious change of direction.


EVENING
STAR
gap
gap
confirmation
sell


ACC LIMITED (ACC)
ksriniwaas@gmail.com
1 uptrend
2. billish candle
3 gapup
4 small bullish or
bearish candle
5 gapdown
6 bearish candle
Evening star

- ఈవినింగ్ స్టార్ పాటర్న్ మూడు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది.
- ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే సమయంలో అప్ ట్రెండ్ స్పష్టంగా కొనసాగుతూ ఉంటుంది.
- మొదటి రోజు కొనసాగుతున్న ట్రెండ్‌కి అనుగుణంగా వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. రెండవ రోజు ట్రెండ్ పై సందేహంతో చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ క్యాండిల్ కలర్ బ్లాక్ లేదా వైట్ కావచ్చు. అనగా స్టార్ పాటర్న్ ఏర్పాటు అవుతుంది.
- మూడవ రోజు గ్యాప్ గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగి బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కాబడుతుంది. ఈ బ్లాక్ క్యాండిల్ బేర్స్ ప్రవేశాన్ని తెలుపుతుంది. ఈ క్యాండిల్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ సగభాగం క్రింద క్లోజ్ అవుతుంది. మూడవ రోజు గ్యాప్ అప్ తప్పనిసరి మాత్రం కాదు.
- మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్, మూడవ రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ ఎంత లాంగ్‌గా ఉంటే రివర్సల్ అంత స్ట్రాంగ్ గా ఉంటుంది.
- రెండవ రోజు మార్కెట్ పై సందేహంతో ఏర్పాటు కాబడే చిన్న బాడీ కలిగిన క్యాండిల్ ప్రైస్‌లో జరిగే రివర్సల్ ను తెలియ చేస్తుంది.
- మొదటి రోజుకు మరియు రెండవ రోజు మధ్య ఏర్పాటు కాబడే గ్యాప్ ప్రైస్‌లో రివర్సల్ జరిగే అవకాశాన్ని తెలియ చేస్తుంది.
- స్టార్ డే (అనగా రెండవ రోజు) ముందు తరువాత ఏర్పడిన గ్యాప్ కూడా రివర్సల్‌ను తెలియచేస్తుంది.
- మూడవ రోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ యొక్క క్లోసింగ్ కూడా రివర్సల్ ఎంత బలంగా జరుగుతున్నదో తెలియచేస్తుంది.

- ఈ పాటర్న్ స్ట్రాంగ్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్. ఈ పాటర్న్ ఏర్పాటు కావడంతోనే ట్రెండ్ రివర్సల్ జరిగినట్టు. ఐనను నిర్ధారణ జరగడం మంచిది.

- ఈ నిర్ధారణ గ్యాప్ డౌన్ ప్రారంభం లేదా లోయర్ క్లోసింగ్ ద్వారా జరుగుతుంది.

- ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి అంటే, నాలుగవ రోజు ప్రైస్ ఈవెనింగ్ స్టార్ పాటర్న్‌లో గల మొదటి క్యాండిల్ ప్రారంభం కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా దిగువన క్లోజ్ కావడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.

# 17. బేరిష్ ఈవెనింగ్ దోజి స్టార్
## (Bearish Evening Doji Star)


ఈవెనింగ్ దోజి స్టార్ పాటర్న్ టాప్ రివర్సల్ సిగ్నల్. ఇది చాలా స్పష్టమైన అప్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ పాటర్న్ ఈవెనింగ్ స్టార్ పాటర్న్ ను పోలి అదే లక్షణాలను కలిగి ఉంటుంది. రెండు పాటర్న్ ల మధ్య గల ఒకే ఒక తేడా, ఈ పాటర్న్ లో రెండవ రోజు ఏర్పాటు కాబడే క్యాండిల్ దోజి. అందువలనే ఈ పాటర్న్ ను బేరిష్ ఈవెనింగ్ దోజీ స్టార్ పాటర్న్ అంటారు.




# 18. షూటింగ్ స్టార్ (Shooting Star)

షూటింగ్ స్టార్ పాటర్న్ కూడా రివర్సల్ పాటర్న్. ఇది ఒకే క్యాండిల్ తో అప్ ట్రెండ్ పై భాగంలో ఏర్పాటు అవుతుంది. దీనిని సులభంగా గుర్తించవచ్చు. చిన్న బాడీ క్రింది వైపు కలిగి దానికి రెండింతల షాడో కలిగి ఉంటుంది. జపనీస్ వారి ప్రకారం ఇది పెద్ద తోక కలిగి ఆకాశంలో నుండి పడిపోతున్న స్టార్ వలె ఉంటుంది. కావున దానిని షూటింగ్ స్టార్ అని పిలవడం జరుగుతుంది. ఈ పాటర్న్ చూడటానికి హగింగ్ మ్యాన్ ను తిరుగేసి చూస్తే ఏ విధంగా ఉండునో ఆ విధంగా ఉంటుంది.


ప్రస్తుతం అప్ ట్రెండ్ కొనసాగుతూ మార్కెట్‌లో వాతావరణం ఆశాజనకంగా ఉంటుంది. ప్రైస్ ఓపెన్ కాబడిన తర్వాత ట్రెండ్ కు అనుగుణంగా ప్రైస్ ఇంకా పైకి జరుగుంది. ప్రైస్ బుల్స్ కంట్రోల్ లో కొనసాగుతుంది. కాని ట్రేడింగ్ చివరి సమయంలో ప్రైస్ బేర్స్ కంట్రోల్ లోకి రావడంతో పై నుండి క్రిందకు దిగజారడం తో చిన్న బాడీ కలిగి, దానికి రెండింతల షాడో కలిగిన క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. పై భాగంలో ఏర్పాటు కాబడిన లాంగ్ షాడో బేర్స్ ప్రవేశించడాన్ని తెలుపుతుంది. ఇక్కడ క్యాండిల్ యొక్క కలరు ముఖ్యం కాదు మరుసటి రోజు లోయర్ ఓపెన్ లేదా బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు ఐనచో ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవుతుంది.




A shooting Star reveals that the bulls are not in control any-more.

## SHOOTING STAR






- ఈ పాటర్న్ ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది. ఈ పాటర్న్ లో క్యాండిల్ కు పై భాగంలో షాడో ఉండి క్రింది భాగంలో బాడీ ఉంటుంది.
- పై భాగంలో ఏర్పాటు కాబడిన షాడో కనీసం బాడీకి రెండింతలు ఉండవలెను.
- క్యాండిల్ బాడీ ట్రేడింగ్ క్రింది భాగంలో ఏర్పాటు అవుతుంది. ఇక్కడ క్యాండిల్ యొక్క కలర్ ముఖ్యం కాదు. కాని బ్లాకు కలర్ క్యాండిల్ ప్రాముఖ్యం కలిగి ఉంటుంది.
- క్యాండిల్ క్రింది భాగం ఎలాంటి షాడో కలిగి ఉండదు. ఒక వేళ ఉన్న అతి చిన్నగా ఉంటుంది.
- షూటింగ్ స్టార్ ఏర్పాటు కాబడిన మరుసటి రోజు తప్పనిసరిగా గ్యాప్ డౌన్ ప్రారంభం కాని, లేదంటే బ్లాక్ క్యాండిల్ లోయర్ క్లోసింగ్ తో ఏర్పాటు కావలెను.
- షూటింగ్ స్టార్ క్యాండిల్ యొక్క పై భాగము షాడో ఎంత పొడవుగా ఉంటే రివర్సల్ కావడానికి అంత ఎక్కువగా అవకాశాన్ని కలిగి ఉంటుంది.
- క్రితం రోజు ముగింపు కంటే షూటింగ్ స్టార్ రోజు గ్యాప్ అప్ జరిగినచో రివర్స్ కు అధిక అవకాశం కలదు.
- షూటింగ్ స్టార్ మరుసటి రోజు ప్రారంభం దాదాపుగా డౌన్‌లో జరుగును.
- షూటింగ్ స్టార్ పాటర్న్ ఏర్పాటు కాబడిన రోజు అధిక వాల్యూం కూడా ఉన్నచో ఆ రోజు ప్రైస్‌లో ర్యాలీ జరిగే అవకాశం కలదు. కాని అది తప్పనిసరికాదు.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్. ఈ పాటర్న్‌కు నిర్ధారణ అవసరం.

– ఈ నిర్ధారణ అనేది షూటింగ్ స్టార్ ఏర్పాటు కాబడిన మరుసటి రోజు తప్పనిసరిగా గ్యాప్ డౌన్ ప్రారంభం కాని లేదంటే, బ్లాకు క్యాండిల్ లోయర్ క్లోసింగ్ తో ఏర్పాటు కావలెను.


ద ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి. అంటే రెండవ రోజున ప్రైస్ షూటింగ్ స్టార్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు గల క్యాండిల్ ప్రారంభం కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ కావడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.


## కికర్ సిగ్నల్ (Kicker Signal)

కికర్ సిగ్నల్ అనేది క్యాండిల్ స్టిక్ పాటర్న్ లలో చాలా పవర్ ఫుల్ పాటర్న్. ఈ సిగ్నల్ రెండు దిశలలో అనగా అప్ మరియు డౌన్ మూమెంట్ లో పనిచేస్తుంది. ఇది రెండు క్యాండిల్స్‌ల కలయిక వలన ఏర్పాటు అవుతుంది. మొదటి క్యాండిల్ ప్రారంభం నుండి ప్రస్తుతం ఉన్న ట్రెండ్ లో కొనసాగుతుంది. రెండవ క్యాండిల్ గ్యాప్‌లో ప్రారంభం కాబడుతుంది. ఈ ప్రారంభం అనేది మొదటి క్యాండిల్ ప్రారంభం వద్దనే ప్రారంభం జరిగి మొదటి క్యాండిల్ కు వ్యతిరేక దిశలో వెళ్ళుతుంది. ఇక్కడ రెండు క్యాండిల్స్ యొక్క కలర్స్ వేరు వేరుగా ఉంటాయి. ఈ విధమైన క్యాండిల్స్ ఏర్పాటు కావడం ట్రేడర్స్ యొక్క సెంటిమెంట్ నాటకీయంగా మార్పు చెందుటను తెలుపుతుంది. ఈ కికర్ సిగ్నల్ వైట్ మరుబోజు, మరియు బ్లాకు మరుబోజు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. మనం ఇదివకే మరుబోజు క్యాండిల్స్ గురించి చదువుకున్నాం. ఈ క్యాండిల్స్ ఎలాంటి షాడోలను కలిగి ఉండవు. ఈ కికర్ సిగ్నల్స్ ప్రైస్ లో చాలా నాటకీయమైన మార్పును చూపిస్తాయి.

# 19. బుల్లిష్ కికర్ సిగ్నల్
## (Bullish Kicker Signal)

బుల్లిష్ కికర్ సిగ్నల్ రెండు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పాటు అవుతుంది. ఇందులో మొదట బ్లాక్ క్యాండిల్ తర్వాత వైట్ క్యాండిల్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే సమయంలో ట్రెండ్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఇందులో రెండు క్యాండిల్స్ యొక్క ప్రారంభం ఒక్క దగ్గరనే జరిగి రెండవ క్యాండిల్ మొదటి క్యాండిల్ కు వ్యతిరేకంగా ఉంటుంది. అనగా మొదట బ్లాక్ క్యాండిల్ తర్వాత వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది.







Bullish Kicker signal reveals very strong buying.




- బుల్లిష్ కికర్ సిగ్నల్ రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది.
- మొదటి క్యాండిల్ ప్రారంభం మరియు రెండవ క్యాండిల్ ప్రారంభం సమానం. కాని, ప్రైస్ మూమెంట్ ప్రారంభం నుండి మొదటి క్యాండిల్‌కు రెండవ క్యాండిల్ వ్యతిరేక దశలో ఉంటుంది.
- కికర్ సిగ్నల్ ఏర్పాటు కాబడే సమయంలో ట్రెండుతో ఏవిధమైన సంబందం లేదు.
- ఈ కికర్ సిగ్నల్ అనేది మార్కెట్ సమయానికి ముందు కాని తర్వాతకాని వెలువడి అశ్చర్యకరమైన న్యూస్ వలన ఏర్పడుతాయి.
- ప్రైస్ ఎట్టి పరిస్థితులలో కూడా క్రితం రోజు ట్రేడింగ్ పరిధిలోకి ప్రవేశించదు.
- క్యాండిల్స్ ఎంత లాంగ్ గా ఉంటే ప్రైస్ లో అంత నాటకీయమైన మార్పు ఉంటుంది.
- క్రితం ముగింపుకి, ఈ రోజు ప్రారంభానికి మధ్య ఇప్పటికి కొంత గ్యాప్ ఉంది. ఐనప్పటికి క్రితం ముగింపుకి, ఈ రోజు ముగింపుకీ భారీ తేడా ఉంటుంది.
- బుల్లిష్ కికర్ సిగ్నల్ మొదట బ్లాక్ క్యాండిల్ తర్వాత వైట్ క్యాండిల్ తో ఏర్పాటు కావడం జరుగుతుంది.
- ఈ కికర్ సిగ్నల్ కు ఒక ప్రత్యేకమైన నిబంధన కలదు. కికర్ సిగ్నల్ ఏర్పాటు కాబడిన మరుసటి రోజు ప్రారంభం గ్యాప్ అప్ తో కాని గ్యాప్ డౌన్ తో గాని వ్యతిరేకమైన దిశలో ప్రైస్‌లో మూమెంట్ కలిగినచో పొజిషన్ నుండి బయటకు రావలెను. కాని, ఇది ఏప్పుడో ఒక్కసారి కాని జరగదు.
- ఈ కికర్ సిగ్నల్ పాటర్న్ చాలా స్ట్రాంగ్ రివర్సల్ పాటర్న్.
- కికర్ సిగ్నల్ పాటర్న్‌లో రెండు క్యాండిల్స్ కూడా మరుబోజు క్యాండిల్స్

# 20. బెరిష్ కికర్ సిగ్నల్ (Bearish Kickers Signal)

బెరిష్ కికర్ సిగ్నల్ కూడా రెండు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పాటు అవుతుంది. ఇందులో మొదట వైట్ క్యాండిల్ తర్వాత బ్లాక్ క్యాండిల్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ పాటర్న్ ఏర్పాటు కాబడే సమయంలో ట్రెండ్ తో ఎలాంటి నిబంధం లేదు. ఇందులో రెండు క్యాండిల్స్ యొక్క ప్రారంభం ఒక్క దగ్గరనే జరిగి రెండవ క్యాండిల్ మొదటి క్యాండిల్ కు వ్యతిరేకంగా ఉంటుంది. అనగా మొదట వైట్ క్యాండిల్ తర్వాత బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది







bullish Kicker signal reveals very strong selling.




- బెరిష్ కికర్ సిగ్నల్ రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది.
- మొదటి క్యాండిల్ ప్రారంభం మరియు రెండవ క్యాండిల్ ప్రారంభం సమానం. కాని ప్రైస్ మూమెంట్ ప్రారంభం నుండి మొదటి క్యాండిల్‌కు, రెండవ క్యాండిల్ వ్యతిరేక దశలో ఉంటుంది.
- కికర్ సిగ్నల్ ఏర్పాటు కాబడే సమయంలో ట్రెండు తో ఏవిధమైన సంబంధం లేదు.
- ఈ కికర్ సిగ్నల్ అనేది మార్కెట్ సమయానికి ముందు కాని, తర్వాత కాని వెలువడిన అశ్చర్యకరమైన న్యూస్ వలన ఏర్పడుతాయి.
- ప్రైస్ ఎట్టి పరిస్థితులలో కూడా క్రితం రోజు ట్రేడింగ్ పరిధిలోకి ప్రవేశించదు.
- క్యాండిల్స్ ఎంత లాంగ్‌గా ఉంటే ప్రైస్ లో అంత నాటకీయమైన మార్పు ఉంటుంది.
- క్రితం ముగింపుకి, ఈరోజు ప్రారంభానికి మధ్య ఇప్పటికే కొంత గ్యాప్ ఉంది. ఐనప్పటికి క్రితం ముగింపుకి, ఈ రోజు ముగింపుకీ భారీ తేడా ఉంటుంది.
- బెరిష్ కికర్ సిగ్నల్ మొదట వైట్ క్యాండిల్ తర్వాత బ్లాక్ క్యాండిల్ తో ఏర్పాటు కావడం జరుగుతుంది.
- ఈ కికర్ సిగ్నల్ కు ఒక ప్రత్యేకమైన నిబంధన కలదు. కికర్ సిగ్నల్ ఏర్పాటు కాబడిన మరుసటి రోజు ప్రారంభం గ్యాప్ అప్ తో కాని గ్యాప్ డౌన్ తో గాని వ్యతిరేకమైన దిశలో ప్రైస్‌లో మూమెంట్ కలిగినచో పొజిషన్ నుండి బయటకు రావలెను. కాని, ఇది ఏప్పుడో ఒక్కసారి కాని జరగదు.
- ఈ కికర్ సిగ్నల్ పాటర్న్ చాలా స్ట్రాంగ్ రివర్సల్ పాటర్న్.
- కికర్ సిగ్నల్ పాటర్న్ లో రెండు క్యాండిల్స్ కూడా మరుబోజు క్యాండిల్స్

# 21. బెరిష్ త్రీ బ్లాక్ క్రోవ్స్
## (Bearish Three Black Crows)


ఈ క్యాండిల్ స్టిక్ పాటర్న్ మూడు నల్లని కాకులు చెట్టు కొమ్మ మీద నుండి క్రిందికి చూసిన విధంగా పోలి ఉండటంతో దీనికి ఈ పేరు వచ్చినది. ఈ పాటర్న్ స్ట్రాంగ్ అప్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు అవుతుంది. ఇది మూడు లాంగ్ బ్లాక్ క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. ఇందులో ప్రతి క్యాండిల్ కూడా దాని లోయర్ ప్రైస్ వద్ద క్లోజ్ కాబడుతుంది. ప్రైస్ అప్ ట్రెండ్ లో కొనసాగుతున్న సమయంలో ఒక్క బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. అనగా అప్ ట్రెండ్ అత్యధిక స్థాయికి చేరుకున్నది, అమ్మకం దారులు ప్రవేశించినారు అని అర్థం. మొదటి బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు జరిగిన తర్వాత మరల వరుసగా ఇంకా రెండు బ్లాక్ క్యాండిల్స్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ప్రతి క్యాండిల్ ప్రారంభం కూడా క్రితం రోజు ఏర్పాటు కాబడినటువంటి క్యాండిల్ బాడీ భాగం లోనే ప్రారంభం కావడం జరుగుతుంది. అనగా ప్రారంభంలో కొనుగోళ్ళు దారులు ప్రైస్‌ని పైకి తీసుకవెళ్ళినా చివరలో అమ్మకందారులు ప్రవేశించడంతో ప్రైస్ ఆ రోజు యొక్క లోయర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది. ఇది ప్రైస్‌లో ఒకేసారి వేగంగా అమ్మకాలు జరుగకుండా, స్థిరంగా అమ్మకాలు జరుగడంను తెలియచేస్తుంది.




Three Black Crows is a negative appearing signal.

# Bearish three black crows







- ఈ పాటర్న్ మూడు వరుస లాంగ్ బ్లాక్ క్యాండిల్స్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ మూడు కూడా సుమారు సమానమైన పొడవును కలిగి ఉంటాయి. ఈ పాటర్న్ చూడటానికి మెట్లు క్రిందికి ఉన్నట్టుగా కూడా ఉండును.
- ఈ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు అప్ ట్రెండ్ కొనసాగును.
- ఈ పాటర్న్ లో గల రెండవ, మూడవ క్యాండిల్ ప్రారంభం అంతకు ముందు రోజు గల బ్లాక్ క్యాండిల్ బాడీ భాగంలోనే ప్రారంభం అవడం జరుగుతుంది. ఈ ప్రారంభం అంతకు ముందు రోజు క్యాండిల్ సగ భాగం కంటే దిగువన ప్రారంభం జరిగితే ఇంకా చాలా మంచిది.
- ప్రతి క్యాండిల్ సుమారు దాని లోయర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది.
- ఈ పాటర్న్ అత్యంత నమ్మకమైన పాటర్న్ మరియు అరుదుగా సంభవించడం జరుగుతుంది.
- ప్రతి రోజు క్యాండిల్ కొత్త లోప్రైస్ వద్దనే క్లోజ్ కాబడుతుంది.
- ఈ పాటర్న్ స్ట్రాంగ్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.
- నాలుగవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం బ్లాకు క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- ఇక్కడ నిర్ధారణను సులభంగా చెప్పాలి అంటే, నాలుగవ రోజున లేదా తరువాత కాని ప్రైస్ మూడవ రోజున ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ క్లోసింగ్ కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసంగ్ కావడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.

# 22. బుల్లిష్ త్రీ వైట్ సోల్డర్స్
# (Bullish Three White Soldiers)

ఈ క్యాండిల్ స్టిక్ పాటర్న్ మూడు వైట్ క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది. ఈ పాటర్న్ చూడటానికి పైకి ఉన్న మెట్ల వలె ఉండును. ఈ పాటర్న్ స్ట్రాంగ్ డౌన్ ట్రెండ్ తర్వాత ఏర్పాటు అవుతుంది. ఈ పాటర్న్ లో ప్రతి క్యాండిల్ కూడా దాని హయ్యర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కాబడుతుంది. ప్రైస్ డ్రౌన్ ట్రెండ్ లో కొనసాగుతున్న సమయంలో ఒక్క వైట్ క్యాండిల్ ఏర్పాటు జరిగిన తర్వాత, మరల వరుసగా ఇంకా రెండు వైట్ క్యాండిల్స్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ప్రతి క్యాండిల్ ప్రారంభం కూడా క్రితం రోజు ఏర్పాటు కాబడినటువంటి వైట్ క్యాండిల్ బాడీ భాగంలోనే ప్రారంభం కావడం జరుగుతుంది. అనగా ప్రారంభంలో అమ్మకం దారులు ప్రైస్ ని క్రిందికి తీసుకువెళ్ళిన చివరలో కొనుగోలు దారులు ప్రవేశించడంతో ప్రైస్ ఆ రోజు యొక్క హయ్యర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది. ఇది ప్రైస్ లో ఒకేసారి వేగంగా కొనుగోళ్ళు జరుగకుండా స్థిరంగా కొనుగోళ్ళు జరగడంను తెలియచేస్తుంది.



Bullish three white soldiers





- ఈ పాటర్న్ మూడు వరుస వైట్ క్యాండిల్స్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ మూడు కూడా సుమారు సమానమైన పొడవును కలిగి ఉంటాయి. ఈ పాటర్న్ చూడటానికి పైకి మెట్లు ఉన్నట్టుగా కూడా ఉండును.

- ఈ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు డౌన్ ట్రెండ్ కొనసాగును.

- పాటర్న్ లో గల రెండవ, మూడవ క్యాండిల్స్ ప్రారంభం అంతకు ముందు రోజు గల క్యాండిల్ బాడీ భాగంలోనే ప్రారంభం కావడం జరుగుతుంది. ఈ ప్రారంభం అంతకు ముందు రోజు క్యాండిల్ సగ భాగం కంటే పైననే ప్రారంభం జరిగితే ఇంకా చాలా మంచిది.

- ప్రతి క్యాండిల్ సుమారు దాని హయ్యర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది.

- ఈ పాటర్న్ అత్యంత నమ్మకమైన పాటర్న్.

- ప్రతి రోజు క్యాండిల్ కొత్త హైప్రైస్ వద్దనే క్లోజ్ కాబడుతుంది.


- ఈ పాటర్న్ స్ట్రాంగ్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.

- నాలుగవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.


- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం, వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది. కాని ఈ పాటర్న్ డౌన్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు కావడమే బలమైన ట్రెండ్ రివర్సల్ సూచన కావున నిర్ధారణ కూడా అవసరం లేదు.

# 23. బెరిష్ త్రి ఐడెన్టికల్ క్రోవ్స్
# (Bearish Three Identical Crows)

త్రి ఐడెన్టికల్ క్రోవ్స్ కూడా త్రీ క్రోవ్స్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది కూడా మూడు బ్లాకు క్యాండిల్స్ కలయిక వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. కాని దీనిలో ఒక్క ముఖ్యమైన తేడా ఏమిటంటే ప్రతి రోజు ప్రారంభం క్రితం ముగింపు వద్ద ప్రారంభ కావడం జరుగుతుంది. ప్రైస్ అప్ ట్రెండ్ లో కొనసాగుతున్న సమయంలో ఒక్క బ్లాకు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఇక్కడ అమ్మకాలు తీవ్రం గానే ఉండి కొనుగోలు దారులు ఎవ్వరు ఉండరు. ప్రతి క్యాండిల్ ప్రారంభం కూడా క్రితం రోజు ఏర్పాటు కాబడినటువంటి క్యాండిల్ ముగింపు వద్దనే ప్రారంభం కావడం జరుగుతుంది.




Bearish three black identical crows



Three Identical Crows demonstrates more anxious selling than the Three Black Crows pattern.

Bearish three black identical crows







- ఈ పాటర్న్ మూడు బ్లాక్ క్యాండిల్స్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. మూడు క్యాండిల్స్ యొక్క బాడీ సుమారు సమానమైన పొడవును కలిగి ఉంటాయి..
- ఈ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు అప్ ట్రెండ్ కొనసాగును.
- ఈ పాటర్న్ లో గల ప్రతి క్యాండిల్ ప్రారంభం, క్రితం రోజు గల క్యాండిల్ ముగింపు వద్దనే ప్రారంభం అవడం జరుగుతుంది.
- ప్రతి క్యాండిల్ సుమారు దాని లోయర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కావడం జరుగుతుంది.
- ప్రతి రోజు క్యాండిల్ కొత్త లోయర్ ప్రైస్ వద్దనే క్లోజ్ కాబడుతుంది.
- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్
- నాలుగవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.

## 24. బెరిష్ టూ క్రోవ్స్ (Bearish Two Crows)


ఈ పాటర్న్ త్రీ డే పాటర్న్ అనగా మూడు క్యాండిల్స్ ల వలన ఏర్పాటు అవుతుంది. అప్ ట్రెండ్ పై భాగంలో మొదట రోజు లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. రెండవరోజు గ్యాప్ అప్ లో ప్రారంభం జరిగి చివరలో ప్రైస్ క్రిందకు దిగజారి చిన్న బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఐనప్పటికి కూడా గ్యాప్ నింప బడదు. మూడవరోజు ప్రారంభం, రెండవ రోజు ఏర్పాటు కాబడినటువంటి చిన్న బ్లాక్ క్యాండిల్ బాడీ భాగంలో ప్రారంభం జరిగి చివరలో ముగింపు మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ బాడీ

భాగంలో క్లోజ్ అవుతుంది. ఈ విధంగా మొదటి మరియు రెండు రోజుల మధ్య ఏర్పాటు కాబడిన గ్యాప్ చాలా త్వరగా నింపబడుతుంది.


స్ట్రాంగ్ అప్ ట్రెండ్ కొనసాగుతూ అందరూ ఆశాజనకంగా ఉన్నప్పుడు ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండుకి అనుగుణంగా మొదటిరోజు వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం, రెండవ రోజు కూడా ట్రెండ్ కు అనుగుణంగా గ్యాప్ అప్ ప్రారంభం జరిగినప్పటికీ చివరలో అమ్మకం దారులు ప్రవేశించడంతో బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. మూడవ రోజు కూడా కొద్దిగా గ్యాప్ అప్‌తో, రెండవ రోజు క్యాండిల్ బాడీ భాగం లో ప్రారంభం కాబడి మొదటి రోజు క్యాండిల్ భాగంలో ముగుస్తుంది.



## Bearish two crows



Two Crows show the disappearance of buying.


Bearish two crows
confirmation
sell


Two crows
ksriniwaas@gmail.com
1. uptrend.
2. bullish candle
3.bearish candle
4. bearish candle

- ఈ పాటర్న్ ప్రైస్ అప్ ట్రెండ్ లో కొనసాగుతున్న సమయంలో మూడు క్యాండిల్స్ వలన ఏర్పాటు అవుతుంది.
- మొదట రోజు లాంగ్ వైట్ క్యాండిల్.
- రెండవ రోజు గ్యాప్ అప్ ప్రారంభం తో బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు జరుగుతుంది. కాని గ్యాప్ నింపబడదు.
- మూడవ రోజు కూడా బ్లాకు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. ఇది రెండవరోజు ఏర్పాటు కాబడిన బ్లాక్ క్యాండిల్ బాడీ బాగంలో ప్రారంభం కాబడి, మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ బాడీ భాగంలో ముగుస్తుంది.
- మూడవ రోజు క్యాండిల్ వలన, మొదటి మరియు రెండవ రోజు క్యాండిల్స్ మధ్య ఏర్పాటు కాబడిన గ్యాస్ నింపబడుతుంది.
- ఈ పాటర్న్ ఈవినింగ్ స్టార్ పాటర్న్ ను పోలి ఉండును.


- ఈ పాటర్న్ ట్రెండ్ రివర్సల్ పాటర్న్.
- నాలుగవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం, బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- సులభంగా చెప్పాలి అంటే నాలుగవ రోజు ప్రైస్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ప్రారంభం కంటే దిగువన ట్రేడ్ జరుగుతూ నిలదిక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగితే షార్ట్ పొజిషన్ తీసుకోవచ్చు.


## మీటింగ్ లైన్స్ (Meeting Lines)

మీటింగ్ లైన్స్ పాటర్న్ రెండు వేరు వేరు రంగుల క్యాండిల్స్ ఒకే క్లోసింగ్ ప్రైస్ వద్ద జరగడంతో ఏర్పాటు అవుతుంది. మొదటి క్యాండిల్ బాడి యొక్క కలర్ ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండుకు అనుగుణంగా ఏర్పాటు అవుతుంది. రెండవ క్యాండిల్ కూడా కొనసాగుతున్న ట్రెండు కు అనుగుణంగా గ్యాప్ లో ప్రారంభం జరిగి చివరలో మొదటి రోజు క్యాండిల్ క్లోసింగ్ వద్దనే రెండవ రోజు క్యాండిల్ క్లోసింగ్ జరుగుతుంది.

# 25. బుల్లిష్ మీటింగ్ లైన్స్ (Bullish Meeting Lines)


బుల్లీష్ మీటింగ్ లైన్ కొద్దిగా ప్రైసింగ్ లైన్ పాటర్న్ లక్షణాలు కలిగి ఉంటుంది. అనగా గ్యాస్ డౌన్ లో ప్రారంభం అవుతుంది. కాని క్లోసింగ్ మాత్రం ప్రైసింగ్ లైన్ పాటర్న్ వలె మొదటి క్యాండిల్ బాడీ భాగంలో కాకుండా క్రితం క్లోసింగ్ వద్దనే జరుగుతుంది. స్ట్రాంగ్ డౌన్ ట్రెండ్ కొనసాగుతున్న సమయంలో కొనసాగుతున్న ట్రెండ్‌కి అనుగుణంగా లాంగ్ బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. ఈ క్యాండిల్స్ క్లోసింగ్ ప్రైస్ వద్ద ఎలంటి షాడోలు లేనట్లు ఐతే, రివర్సల్ ఇంకా స్ట్రాంగ్ గా జరుగుతుంది. మొదటి క్యాండిల్ బాడీ ఉన్నంత పొడవు రెండవ క్యాండిల్ బాడీ ఉండనవసరం లేదు.




The Meeting line pattern reveals a complete chaarme in investor sentiment

## Bullish meeting lines








- ఈ పాటర్న్ రెడు క్యాండిల్స్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది.
- బుల్లిష్ మీటింగ్ లైన్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు ప్రైస్ డౌన్ ట్రెండ్ లో కొనసాగుతుంది.
- మొదటి రోజు ట్రెండు కు అనుగుణంగా బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది.
- రెండవ రోజు కొనసాగుతున్న ట్రెండుకు అనుగుణంగా గ్యాప్ డౌన్ లో ప్రారంభం కావడం జరుగుతుంది.
- రెండవ రోజు క్యాండిల్ క్లోసింగ్ మాత్రం మొదటి క్యాండిల్ క్లోసింగ్ వద్దనే జరుగుతుంది. దీనితో రెండవ రోజు వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. అనగా రెండు క్యాండిల్స్ క్లోసింగ్ ఒకే ప్రైస్ వద్ద జరుగుతుంది.
- మొదటి రోజు బ్లాక్ క్యాండిల్ రెండవ రోజు వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతాయి.
- మొదటి, రెండవ రోజు కూడా లాంగ్ క్యాండిల్స్ ఏర్పాటు కావడం జరుగుతాయి.
- క్యాండిల్స్ ఎంత లాంగ్‌గా ఏర్పాటు జరిగితే, ట్రెండ్ రివర్సల్ అవడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుంది.
- ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్.
- మూడవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- సులభంగా చెప్పాలి అంటే ప్రైస్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన బ్లాకు క్యాండిల్ ప్రారంభం కంటే పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కు కోవడం లేదా క్లోసింగ్ జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.


# 26. బెరిష్ మీటింగ్ లైన్స్ (Bearish Meeting Lines)

బెరిష్ మీటింగ్ లైన్ పాటర్న్ కూడా డార్క్ క్లోవ్ పాటర్న్ లక్షణాలను కలగి ఉంటుంది. అనగా గ్యాప్ అప్ ప్రారంభం జరిగి క్లోసింగ్ మాత్రం మొదటి క్యాండిల్ భాగంలో కాకుండా మీటింగ్ లైన్స్ పాటర్న్ లో రెండు క్యాండిల్ యొక్క క్లోసింగ్ ఒకే దగ్గర జరుగుతుంది. స్ట్రాంగ్ అప్ ట్రెండ్ కొనసాగుతున్న సమయంలో కొనసాగుతున్న ట్రెండ్ క అనుగుణంగా లాంగ్ వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. మరుసటి రోజు గ్యాస్ అప్ లో ప్రారంభం జరిగి చివరకు క్లోసింగ్ సమయానికి క్రితం రోజు ముగింపు వద్దనే క్లోసింగ్ జరుగుతుంది. క్యాండిల్స్ క్లోసింగ్ ప్రైస్ వద్ద ఎలాంటి షాడోలు లేనట్టు ఐతే రివర్సల్ ఇంకా స్ట్రాంగ్‌గా జరుగుతుంది. మొదటి క్యాండిల్ బాడీ ఉన్నంత పొడవు రెండవ క్యాండిల్ బాడీ ఉండనవసరం లేదు.






The Meeting line pattern reveals a complete change in investor sentiment


Bearish meeting lines
confirmation
sell



Bearish meeting line
1. uptrend
2. long bullish candle
3.long bearish candle
4.bearish, bullish candle
closing price same

- ఈ పాటర్న్  రెండు క్యాండిల్స్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది.
- బెరిష్ మీటింగ్ లైన్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు ప్రైస్ అప్ ట్రెండ్ లో కొనసాగుతుంది.
- మొదటి రోజు ట్రెండు కు అనుగుణంగా వైట్ క్యాండిల్ ఏర్పాటు అవుతుంది.
- రెండవ రోజు కొనసాగుతున్న ట్రెండుకు అనుగుణంగా గ్యాప్ అప్ లో ప్రారంభం కావడం జరుగుతుంది.
- రెండవ రోజు క్యాండిల్ క్లోసింగ్, మొదటి క్యాండిల్ క్లోసింగ్ వద్దనే జరుగుతుంది. దీనితో రెండవ రోజు బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం జరుగుతుంది. అనగా రెండు క్యాండిల్స్ క్లోసింగ్ ఒకే ప్రైస్ వద్ద జరుగుతుంది.
- మొదటి రోజు వైట్ క్యాండిల్, రెండవ రోజు బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు అవుతాయి.
- మొదటి, రెండవ రోజు కూడా లాంగ్ క్యాండిల్స్ ఏర్పాటు కావడం జరుగుతాయి.
- క్యాండిల్స్ ఎంత లాంగ్‌గా ఏర్పాటు జరిగితే ట్రెండ్ రివర్సల్ అవడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుంది.
- ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్.
- మూడవ రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ డౌన్ ప్రారంభం, బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- సులభంగా చెప్పాలి అంటే, ప్రైస్ మొదటి రోజు ఏర్పాటు కాబడిన వైట్ క్యాండిల్ ప్రారంభం కంటే దిగువన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరిగితే షాట్ పొజిషన్ తీసుకొనవచ్చు.


## బెల్ట్ హోల్డ్ (Belt Hold)

బెల్డ్ హోల్డ్ క్యాండిల్ స్టిక్ పాటర్న్ ఒకే క్యాండిల్ వలన ఏర్పాటు కావడం జరుగుతుంది. బుల్లిష్ బెల్ట్ హోల్డ్ క్యాండిల్ డౌన్ ట్రెండ్‌లో గ్యాప్ డౌన్ ప్రారంభం జరిగి అక్కడి నుండి ప్రైస్ పైకి వెళ్లడం వలన ఏర్పాటు అవుతుంది. దీనిని వైట్ ఓపెనింగ్ మరుజోబు లేదా వైట్ ఓపెనింగ్ షెవెన్ బాటం అంటారు. బెరిష్ బెల్ట్ హోల్డ్ దీనికి వ్యతిరేకంగా ఉంటుంది. బెరిష్ హోల్డ్ అప్ ట్రెండ్‌లో గ్యాప్ అప్ జరిగి అక్కడి నుండి ప్రైస్ కిందకు పడిపోవడం వలన ఏర్పాటు అవుతుంది. దీనిని బ్లాక్ ఓపెనింగ్ మరుజోబు లేదా బ్లాక్ ఒపెనింగ్ షెవెన్ హెడ్ అంటారు. బెల్ట్ హోల్డ్ యొక్క బాడీ ఎంత లాంగ్ ఉంటే రివర్సల్ కూడా అంత ఎక్కువగా ఉంటుంది.


## 27. బుల్లిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్ (Bullish Belt Hold Pattern)



Bullish belt hold



Bullish belt hold








- బుల్లిష్ బెల్ట్ ఒకే వైట్ క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది.
- పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు ప్రైస్ డౌన్ ట్రెండ్ లో కొనసాగుతుంది.
- కొనసాగుతున్న డౌన్ ట్రెండ్‌కి అనుగుణంగా ప్రైస్ గ్యాప్ డౌన్ లో ప్రారంభం జరిగి అక్కడి నుండి ప్రైస్ పైకి వెళ్ళి ఓపెనింగ్ వైట్ మరుబోజు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. అనగా క్యాండిల్ బాడీ క్రింది వైపు ఎలాంటి షాడో ఉండదు.
- క్యాండిల్ బాడీ ఎంత లాంగ్ ఉంటే రివర్సల్ కూడా అంతే స్ట్రాంగ్‌గా ఉంటుంది.
- ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్.
- మరుసటి రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాప్ అప్ ప్రారంభం, వైట్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా హయ్యర్ క్లోసింగ్ వలన అవుతుంది.


– సులభంగా చెప్పాలి అంటే ప్రైస్ బుల్లిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు రోజు క్యాండిల్ ప్రారంభం కంటే పైన ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే లాంగ్ పొజిషన్ తీసుకొనవచ్చు.

## 28. బెరిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్
**(Bearish Belt Hold Pattern)**



## Bearish belt hold






- బెరిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్ ఒకే బ్లాక్ క్యాండిల్ వలన ఏర్పాటు అవుతుంది.
- పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు ప్రైస్ అప్ ట్రెండ్ లో కొనసాగుతుంది.
- కొనసాగుతున్న అప్ ట్రెండ్ కి అనుగుణంగా ప్రైస్ గ్యాప్ అప్‌లో ప్రారంభం జరిగి అక్కడి నుండి ప్రైస్ క్రిందకు దిగజారి బ్లాక్ ఓపెనింగ్ మరుబోజు క్యాండిల్ ఏర్పాటు అవుతుంది. అనగా క్యాండిల్ బాడీ పైవైపు షాడో ఉండదు.
- క్యాండిల్ బాడీ ఎంత లాంగ్ ఉంటే రివర్సల్ కూడా అంతే స్ట్రాంగ్‌గా ఉంటుంది.
- ఈ పాటర్న్ రివర్సల్ పాటర్న్.
- మరుసటి రోజు ట్రెండ్ రివర్సల్ నిర్ధారణ అవసరం.
- ఈ నిర్ధారణ అనేది గ్యాస్ డౌన్ ప్రారంభం, బ్లాక్ క్యాండిల్ ఏర్పాటు కావడం లేదా లోయర్ క్లోసింగ్ వలన అవుతుంది.
- సులభంగా చెప్పాలి అంటే ప్రైస్ బెరిష్ బెల్ట్ హోల్డ్ పాటర్న్ ఏర్పాటు కావడానికి ముందు రోజు గల క్యాండిల్ ప్రారంభం కంటే, దిగువనే ట్రేడింగ్ జరుగుతూ నిలదొక్కుకోవడం లేదా క్లోసింగ్ జరగడం జరిగితే షార్ట్ పొజిషన్ తీసుకొనవచ్చు.

# 29. క్యాండిల్ స్టిక్ పాటర్న్ లిస్టు

క్యాండిల్ స్టిక్ చార్ట్ పాటర్న్స్ లో మొత్తం సుమారు వంద వరకు పాటర్న్స్ కలవు. మనం ఇక్కడ ఎక్కువగా ఏర్పాటు కాబడుతున్న పాటర్న్స్ మాత్రమే మీకు తెలియచేయడం జరిగినది. వాటి మొత్తం లిస్టు ఇక్కడ ఇవ్వబడినది.

1. Bullish engulfing
2. Bearish engulfing
3. Hammer
4. Hanging man
5. Inverted hammer
6. Piercing line
7. Dark cloud cover
8. Bullish harami
9. Bullish harami cross
10. Bearish harami
11. Bearish harami cross
12. Morning star
13. Bullish morning doji star
14. Evening star
15. Evening doji star
16. Shooting star
17. Bullish kicker signal
18. Bearish kicker signal
19. Bearish three black crows
20. Bullish three white soldiers
21. Bearish three identical crows
22. Bearish two croves
23. Bullish meeting lines
24. Barish meeting lines
25. Bullish belt hold

26. Bearish belt hold
27. Bullish unique three river bottom
28. Bullish break away
29. Bearish break away
30. Bullish three inside up
31. Bearish three in side down
32. Bullish three out side up
33. Bearish three out side down
34. Bullish abandoned baby
35 Bearish abandoned baby
36. Bullish concealing baby swallow
37. Bullish homing pigeon pattern
38. Bullish ladder bottom
39. Bullish matching low
40. Bullish stick sandwich pattern
41. Bullish three stars in the south
42. Bearish advance black pattern
43. Bullish tri star pattern
44. Bearish try star pattern
45. Berish deliberation
46. Bullish side by side white lines
47. Bearish side by side white lines
48. Mat hold
49. Bullish rising three methods
50. Bearish falling three methods
51. Thrusting
52. Bullish down side gap three methods
53. Bearish down side gap three methods
54. Bullish upside tasuki gap
55. Bearish down side tasuki gap
56. Bullish separating lines
57., Berish separating lines

58. Bullish three ine strike
59. Bearish three line strike
60. On neck line
61. In neck line

## 30. క్యాండిల్ స్టిక్ పాటర్న్స్ వాటి విశ్వసనీయత ప్రకారం విభజన

మనం క్యాండిల్ స్టిక్ పాటర్న్సు ను ఏవిధంగా విభజించవచ్చునో ఇది వరకే నేర్చుకున్నాం. మళ్ళి ఒక్కసారి మనం ఇక్కడ గుర్తు చేసుకుందాం. క్యాండిల్ స్టిక్ పాటర్న్సు వాటి విశ్వసనీయత ప్రకారం రివర్సల్ పాటర్న్సు, కంటిన్యూస్ పాటర్న్సు అని రెండు రకాలు కలవు. మళ్ళీ రివర్సల్ పాటర్న్సు బుల్లిష్ రివర్సల్ మరియు బేరిష్ రివర్సల్ అని రెండు రకాలు కలవు.

బుల్లిష్ రివర్సల్ పాటర్న్ అనగా ప్రైస్ డౌన్ ట్రెండ్ నుండి రివర్స తీసుకొని అప్ ట్రెండ్ కు మారుటను, బేరిస్ రివర్సల్ పాటర్న్ అనగా ప్రైస్ అప్ ట్రెండ్ నుండి రివర్స్ తీసుకొని డౌన్ ట్రెండ్ కు మారుటను తెలియచేస్తాయి. కంటిన్యూస్ పాటర్న్సు కూడా బుల్లిష్ కంటిన్యూస్ పాటర్న్సు మరియు బేరిష్ కంటిన్యూస్ పాటర్న్సు అని రెండు రకాలు కలవు. బుల్లిష్ కంటిన్యూస్ పాటర్న్సు అప్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు జరిగి అప్ ట్రెండ్ కంటిన్యూస్ జరుగుటను తెలియచేస్తాయి. బేరిష్ కంటిన్యూస్ పాటర్న్సు డౌన్ ట్రెండ్ సమయంలో ఏర్పాటు జరిగి డౌన్ ట్రెండ్ కంటిన్యూస్ జరుగుటను తెలియచేస్తాయి.

## REVARSAL PATTERNS HIGH RELIABILITY

| | | |
|---|---|---|
| 1. | Priceing pattern | Bullish rivarsal |
| 2. | Darkcloud cover | Bearish rivarsal |
| 3. | Moning star | Bullish rivarsal |
| 4. | Evening star | Berish rivarsal |
| 5. | Morning doji star | Bullish rivarsal |
| 6. | Evening doji star | Bearish rivarsal |
| 7. | Bullish Kicker signal | Bullish rivarsal |
| 8. | Bearish Kicker signal | Bearish rivarsal |
| 9. | Bearish three black crowes | Bearish rivarsal |
| 10. | Bullish three white soldiers | Bullish rivarsal |
| 11. | Two crowes | Bearish rivarsal |
| 12. | Three inside up | Bullish rivarsal |
| 13. | Three inside down | Bearish rivarsal |
| 14. | Bullish three outside up | Bullish rivarsal |
| 15. | Bearish three outside down | Bearish rivarsal |
| 16. | Bullish abaded baby pattern | Bullish rivarsal |
| 17. | Bearish abanded baby paatarn | Bearish rivarsal |
| 18. | Bullish concealing baby swallow | Bullish rivarsal |

## REVARSAL PATTERNS MEDIUM RELIABILITY

| | | |
|---|---|---|
| 19. | Bullish engulfing | Bullish rivarsal |
| 20. | Berish engulfing | Buarish rivarsal |
| 21. | Hammer | Bullish rivarsal |
| 22. | Hanging man | Bearish rivarsal |
| 23. | Inverted hammer | Bearish rivarsal |
| 24. | Bearish harami | Bullish rivarsal |
| 25. | Bullish harami cross | Bullish rivarsal |
| 26. | Bearish harami | Bearish rivarsal |
| 27. | Bearish harami cross | Bearish rivarsal |

| | | |
|---|---|---|
| 28. | Shooting star | Bearish rivarsal |
| 29. | Three identical crowes | Bearish rivarsal |
| 30. | Bullish meeting lines | Bullish rivarsal |
| 31. | Bearish meeting lines | Bearish rivarsal |
| 32. | Bullish belt hold | Bullish rivarsal |
| 33. | Bearish belt hold | Bearish rivarsal |
| 34. | Bullish three unique river bottom | Bullish rivarsal |
| 35. | Bullish break away | Bullish rivarsal |
| 36. | Bearish break away | Bearish rivarsal |
| 37. | Bullish homing pigion | Buillish rivarsal |
| 38. | Bullish ladder bottom | Bullish rivarsal |
| 39. | Bullish matching low | Bullish rivarsal |
| 40. | Bullish stick sandwich | Bullish rivarsal |
| 41. | Bullish Three stars in the south | Bullish rivarsal |
| 42. | Bearish Advance black pattern | Bearish rivarsal |
| 43. | Bullish Tri star | Bullish rivarsal |
| 44. | Bearish tri star | Bearish rivarsal |
| 45. | Barish deliberation | Bearish rivarsal |
| 46. | Bullish tweezer bottom | Bullish rivarsal |
| 47. | Bearish tweezer top | Bearish rivarsal |

**HIGH CONTINUATION PATTERNS**

| | | |
|---|---|---|
| 48. | Bullish side -by-side-white lines | Bullish continuous |
| 49. | Bearish side-by-side-white lines | Bearish continuous |
| 50. | Mat Hold | Bullish continuous |
| 51. | Rising three methods | Bullish continuous |
| 52. | Falling three methods | Bearish continuous |

**MEDIUM CONTINUATION PATTERNS**


| | | |
|---|---|---|
| 53. | Thrusting | Bearish continuous |
| 54. | Up side gap three methods | Bullish continuous |

| | | |
|---|---|---|
| 55. | Down side gap three methods | Bearish continuous |
| 56. | Up side tauski gap | Bullish continuous |
| 57. | Down side tauski gap | Bearish continuous |
| 58. | Bullish separating line | Bullish continuous |
| 59. | Bearish separating lines | Bearish continuous |
| 60. | Bullish three line strike | Bullish continuous |
| 61. | Bearish three line strike | Bearish continuous |
| 62. | In neck | Bearish continuous |
| 63. | On neck | Bearish continuous |


## 31. క్యాండిల్ స్టిక్ పాటర్న్ ఇమేజేస్

మీరు ఇక్కడ ఇవ్వబడిన క్యాండిల్ పాటర్న్ ఇమేజేస్ కొన్ని రోజుల పాటు జాగ్రత్తగా గమనించగలిగితే మీరు ఈ పాటర్న్ ఏర్పాటు జరిగినప్పుడు ప్రైస్ ఏవిధంగా ప్రవర్తించ గలదో అంచనా వేసి దానికి తగినట్టుగా లాంగ్ పొజిషన్ లేదా షార్ట్ పొజిషన్ తీసుకోవడం చేయవచ్చు.


Bullish Engulfing Pattern




Bearish Engulfing Pattern




HAMMER




**HANGING MAN**





**INVERTED HAMMER**




piercing line





Dark Cloud Cover



BULLISH
HARAMI


Bullish harami cross


BEARISH HARAMI




Bearish harami cross




MORNINIG STAR




Bullish morning doji star








Bearish evening doji star




**SHOOTING STAR**




**Bullish kicker signal**




**Bearish kicker signal**




**Bearish three black crows**




Bullish three white soldiers




Bearish three black identical crows




Bearish two crows




Bullish meeting lines




Bearish meeting lines




Bullish belt hold



Bearish belt hold




Bullish unique three river bottom




Bullish break away




Bearish Breakaway




Bullish three in side up




Bearish three in side down




Bullish three out side up




Bearish three out side down



bullish abandoned baby




Bearish abandoned baby pattern




Bullish Concealing Baby Swallow




Bullish matching low




Bullish ladder bottom




Bullish matching low






Bullish stick sandwich




Bullish three stars in the south






Bearish Advance Block
confirmation
sell



llish tri star


Bearish tri star


## Bearish delibaration







Bullish Side by side white lines




Bearish side by side white lines




Mat hold




Bullish rising three methods





Bearish falling three methods





Thursting





Upside gap three methods
Down side gap three methods
Upside tasuki gap
gap


Down side tasuki gap
gap


Bullish Separating lines


Bearish Separating lines


Bullish Three -line-strike



Bearish three line strike



On neck line



In neck line






**SWATHI BOOK HOUSE**

Rahiman Street, Arundalpet, Vijayawada -2